
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 18, డిసెంబర్ 2025 | 16 పేజీలు





# పకడ్బందీగా.. పోలింగ్

**సూర్యాపేట జిల్లాలో 89.25శాతం పోలింగ్**

**నల్లగొండ జిల్లాలో 88.72 శాతం పోలింగ్**

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు**

**గట్టి బందోబస్తు ఏర్పాటు**

2 లో..

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో మూడవ విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరిగింది. రెండు జిల్లాల్లో భారీగా పోలింగ్ నమోదయింది. జిల్లా కలెక్టర్లు ఇలా త్రిపాఠి, తేజస్ నందలాల్ పవర్, ఎస్పీలు శరత్చంద్ర పవర్, నరసింహ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధి ఆంక్షలు విధించారు. పలు కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలో ఏడు మండలాలలో 124 గ్రామ పంచాయతీల సర్పంచులకు,1061 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది.
ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)





1176 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి, చింతలపాలెం, హుజూర్నగర్, మేళ్లచెరువు, పాలకీడు మండలాలలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. పలు సూచనలు చేశారు. పొనుగోడు, కోమటికుంట, కల్మటి తండా, గుండ్లపాడు, రాఘవాపురం, వేపల సింగారం, రఘునాధపాలెం, యాతవాకిళ్ళ తదితర గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ



16వ పేజీలో..

# గ్రామ అభివృద్ధికి.. దిశానిర్దేశం

**జాజిరెడ్డిగూడెం, (ప్రభాతవార్త) :** గ్రామ పంచాయతీ వ్యవస్థలో సర్పంచ్ కీలక పాత్ర పోషిస్తూ గ్రామాభివృద్ధికి మూలస్తంభంగా నిలవాలి. గ్రామ పాలన సక్రమంగా సాగేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలను సమర్థ వంతంగా అమలు చేయడం సర్పంచ్ ప్రధాన బాధ్యతగా ఉండాలి. గ్రామ పంచాయతీ నిధులు, సిబ్బంది నిర్వహణను సమర్థంగా పర్యవేక్షిస్తూ గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని పాలనను ముందుకు తీసుకెళ్లాలి.

గ్రామంలో రోడ్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధం, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సర్పంచ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.గ్రామసభలు – ప్రజాస్వామ్యానికి పునాదిగ్రామసభలు నిర్వహించడం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. గ్రామాభివృద్ధి పనులపై చర్చించి ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవాలి.




2 లో..

## జిల్లాలో మూడవ విడతలో 92.56 శాతం

# పోలింగ్ నమోదు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మూడవ విడత ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. బుధవారం జిల్లాలోని సంబంధిత మండలాల్లో నిర్వహించిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 92.56 శాతం పోలింగ్ నమోదు అయినట్లు వెల్లడించారు. జిల్లాలో ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టినట్లు తెలిపారు. మూడవ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఎన్నికలను విజయవంతం చేశారని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ

## పకడ్బందీగా పోలింగ్

**(మొదటి పేజీ తరువాయి..)**

నరసింహ పరిశీలించారు. చింతలపాలెం మండలంలో 90.99 శాతం, గరిడేపల్లి మండలంలో 88.84 శాతం, హుజూర్నగర్ మండలంలో 90.78!!, మఠంపల్లి మండలంలో 89.91 శాతం, మేళ్లచెరువు మండలంలో 86.59!!, నేరేడుచర్ల మండలంలో 88.10 శాతం, పాలకీడు మండలంలో 89.25!! పోలింగ్ నమోదయింది. ఏడు మండలాల్లో 1,71,903 ఓట్లకు గాను పురుషులు 83,390 మంది మహిళలు 88,507 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చింతలపాలెం మండలంలో ఎక్కువగా 90.99 శాతం పోలింగ్ నమోదు కాగా తక్కువగా మేళ్లచెరువు మండలంలో 86.59!! పోలింగ్ నమోదయింది. జిల్లా వ్యాప్తంగా 89.25!! పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. నల్గొండ జిల్లాలోని 9 మండలాల్లో 88.72 శాతం పోలింగ్ నమోదయింది. ఎక్కువగా పోలింగ్ నేరడు కొమ్ము మండలంలో 91.49 శాతం పోలింగ్ నమోదు కాగా తక్కువగా కొండమల్లేపల్లి మండలంలో 85.12 శాతం పోలింగ్ నమోదయింది. చందంపేట మండలంలో 88.11 శాతం, చింతపల్లి మండలంలో 90 శాతం, దేవరకొండ మండలంలో 88.47!!, గుడిపల్లి మండలంలో 89.92 శాతం గుండ్లపల్లి మండలంలో 86.93!!, గుర్రంపోడు మండలంలో 91.03!!, కొండమల్లేపల్లి మండలంలో 85.12 శాతం, నేరేడు కొమ్ము మండలంలో 91.49 శాతం, పెద్ద ఆడిచర్లపల్లి మండలంలో 87.98 శాతం జిల్లా వ్యాప్తంగా 88.72 శాతం పోలింగ్ నమోదయింది. 9 మండలాలలో 2,28,135 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,310 మంది మహిళలు 1,13,816 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో 269 గ్రామ పంచాయతీల సర్పంచులకు 2206 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇందులో 42 గ్రామపంచాయతీలు సర్పంచులు ఏకగ్రీవం కాగా 596 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో 227 గ్రామపంచాయతీల స్థానాలకు 1603 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దేవరకొండ డివిజన్ పరిధిలోని తాటికల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించి ఫలితాలను ప్రకటించాలని డిపిఓ లను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ సిసి కెమెరాల పరివేక్షణలో చేయాలని సూచించారు. అదేవిధంగా నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. మూడో విడతలో కూడా వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముఖ్యంగా కొత్తగా ఓటు వచ్చిన యువతీ యువకులు ఓటు వేశారు. మొదటిసారిగా ఓటు వేసినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద యువతి యువకులు ఓటు వేసేందుకు బారులు తీరారు. కలెక్టర్లు, నోడల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, జిల్లాల ఎస్పీలు నిరంతరము పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల వ్యాప్తంగా మూడు విడతల గ్రామపంచాయతీల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఇది ఇలా ఉండగా కౌంటింగ్ కొనసాగుతుంది. మెజారిటీ సర్పంచ్ స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. అధికారికంగా ఫలితాలు ప్రకటించడానికి సమయం పడుతుందని అధికారులు అంటున్నారు. సూర్యాపేట నల్లగొండ జిల్లాలోని 16 మండలాలలో మూడో విడతలో కూడా కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. మూడవ విడతలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 74 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవమయ్యాయి. నల్లగొండ జిల్లాలో 42 సర్పంచుల స్థానాలు ఏకగ్రీవం కాగా 40 సర్పంచుల స్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. భారత రాష్ట్ర సమితి కేవలము రెండు స్థానాలకు పరిమితమైంది. సూర్యాపేట జిల్లాలో 22 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవం కాగా 21 కాంగ్రెస్ పార్టీకి దక్కాయి. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 10 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవం కాగా 8 సర్పంచుల స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. మొదటి, రెండవ, మూడవ విడతల్లో ఏకగ్రీవమైన సర్పంచుల స్థానాలను పరిశీలిస్తే కాంగ్రెస్ ముందు వరుసలో నిలిచింది. మూడో విడతలో కూడా ఏకగ్రీవాలు పోను మిగిలిన గ్రామపంచాయతీలలో కడపటి వార్తలు అందేసరికి కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో ముందంజలో ఉన్నారు. వార్డు సభ్యుల స్థానాల ఫలితాలు ప్రకటించడంతో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. గెలిచిన చోట్ల ఆయా పార్టీల అభ్యర్థులు, పార్టీల శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈనెల 22న కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1782 గ్రామపంచాయతీలలో కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి.

# మూడో విడత పోలింగ్ ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
### పటిష్టమైన బందోబస్తు మధ్య
### కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ

**కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీ దేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు. మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీ దేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి మరియు బ్యాలెట్ పేపర్లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా టేకులపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షిస్తూ, ఓటింగ్ సజావుగా జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలట్ పేపర్లు, సీలింగ్ విధానం, ఓటర్ల రిజిస్టర్, పోలింగ్ సిబ్బంది హాజరు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు త్రాగునీరు, ర్యాంప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరగేలా చూడాలని ఆదేశించారు. సమస్యాత్మక పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏ చిన్న లోపం కనిపించినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## జిల్లాలో మూడవ విడతలో 92.56 శాతం పోలింగ్ నమోదు

**(మొదటి పేజీ తరువాయి..)**

సంఘటనలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూమొదటి, రెండవ, మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసినప్పటికీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోనే ఉంటుందని, ఎన్నికల కమిషన్ నుండి తదుపరి మార్గదర్శకాలు జారీ అయ్యే వరకు కోడ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు. ఎన్నికల నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## ఈనెల 22న నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**నడిగూడెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**
నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ఈనెల 22న నిర్వహించే విధంగా పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ముందుగా ఈనెల 20న నిర్వహించాలని నిర్ణయించారు. పలువురు చేసిన విజ్ఞప్తుల మేరకు ప్రమాణ స్వీకారం ఈనెల 22న నిర్వహించేలా ఉత్తర్వులు వెలబడ్డాయి. బుధవారంతో మూడవ విడత పోలింగ్ పూర్తయింది. ఫలితాలను కూడా ప్రకటించారు. ఉప సర్పంచుల ఎన్నిక కూడా జరిగింది. ఇక ప్రమాణ స్వీకారం మిగిలిపోయింది. ఈనెల 22న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 1782 గ్రామాలలో కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ పరిస్థితులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. జిల్లాలో పంచాయితీ ఎన్నికల మూడో విడత పోలింగ్ లో భాగంగా జూలూరుపాడు మండలం పాపకొల్లు, సుజాతనగర్ మండలం సర్వారం, లక్మిదేవిపల్లి మండలం చాతకొండ, టేకులపల్లి, దాసుతండా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న పోలింగ్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులంతా అప్రమత్తతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులంతా బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన..అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం

**ఏన్కూరు, డిసెంబర్17, ప్రభాతవార్త:**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన నేపథ్యంలో బుధవారం ఏన్కూరు మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించారు. మండల పరిధిలోని తూతక్క లింగ న్నపేట..కోదండరాంపురం తండా.. తిమ్మరావుపేట.. సూర్యతండా.. గార్లఒ డ్డు..అక్కినపురం తండా. .రేపల్లెవాడ.. భద్రుతండా..క్రిటికల్ పోలింగ్ కేంద్రా లలో బందోబస్త ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రశాంత వాతావరణం లో జరిగిన ఎన్నికలు అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘి స్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు..స్థానిక ప్రజలకు..రాజకీయ నాయకులు.. సహకారం అందించాల ని ఆయన అన్నారు. సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమ తి లేదని..నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆ యన అన్నారు.

# ప్రశాంతంగా మూడవ విడత ఎన్నికల ప్రక్రియ

**- పోలింగ్ తీరును పరిశీలించిన అబ్జర్వర్, ఎన్నికల అధికారి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతుందని ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో దేవరుప్పుల, పాలకుర్తి మండలంలో పలు పోలింగ్ కేంద్రాలని ఎన్నికల అబ్జర్వర్, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం సందర్శించి ఓటింగ్



సరళిని, పోలింగ్ ఏర్పాట్లు, ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన ఓటింగ్ కంపార్ట్మెంట్, లైటింగ్, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ తదితర వివరాలను అలాగే పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిస్థితులు, శాంతి భద్రతలు తదితర అంశాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ఓట్ల లెక్కింపునకు సంబంధించిన సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులకు పోలీస్ సిబ్బందికి పలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.






# సర్పంచ్‌లుగా గెలిచిన పీఏసీఎస్ డైరెక్టర్లకు సన్మానం

బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం పీఏసీఎస్ డైరెక్టర్లు ఉన్న ఇద్దరు డైరెక్టర్‌లు సర్పంచ్‌గా గెలుపొందిన తమ్మడపల్లి సర్పంచ్ బేజాడి సిద్దులు, లింగంపల్లి సర్పంచ్ మద్దికుంట రాధారెడ్డి లను పిఏసిఎస్ పాలకవర్గం ఆధ్వర్యంలో సత్కరించి సన్మానించారు. సన్మానం చేసిన వారిలో పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, డైరెక్టర్లు వేముల లక్ష్మణ్ గౌడ్, దాసారం శ్రీనివాస్, కానుగంటి బాలచందర్, గడిపే ప్రభాకర్, భాస్కర్, సీఈఓ కాషా బాలస్వామి, పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేలా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. పాలకుర్తి మండలంలోని తొర్రూర్ (జె) గ్రామ పంచాయతీ, బొమ్మెర గ్రామ




పంచాయతీల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణను, ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఓటర్ల క్యూలైన్ నిర్వహణ, తాగునీరు-శౌచాలయ సదుపాయాలు, వృద్ధులు, దివ్యాంగులకు ర్యాంపులు, భద్రతా ఏర్పాట్లు, లైటింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలని ఆదేశించారు.




# శ్రీ శివ సీతారామాంజనేయస్వామి దేవస్థానానికి రూ.2.40లక్షల విరాళం

బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి పునః నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కీ.కుడికాల జనమ్మ -బాల సిద్దయ్య కోడలు, కుమారుడు కుడికాల మమత-రవి ఆలయం ముందు ధ్వజస్తంభన ప్రతిష్ఠాపన విరాళముగా రూ.2.40లక్షలు అందించనున్నట్లు తెలిపారు. దీనికిగాను రూ.2.40 (రెండు లక్షల నలభై వేల రూపాయలు) ధ్వజస్తంభన ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు, క్రేన్‌తోసహా ధ్వజస్తంభన ప్రతిష్ఠాపన పూర్తియ్యేవరకు అన్ని ఖర్చులు విరాళముగా అందించారు. ఈ కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, మారోజు సత్యనారాయణ, ఆముదాల మల్లారెడ్డి, నాచగోని సిద్దేశ్వర్, సుంకే కనకయ్య, ఆముదాల ఇంద్రారెడ్డి, నర్మేట చంద్రమౌళి, పైసా నాగరాజు, కొన్నే బాలరాజు, ఆముదాల భూపాల్ రెడ్డి, వేములవాడ చంద్రమౌళి, జయరాములు, ఉత్కం శీను, పులిగిల్ల విశ్వనాథం, నేరెళ్ల రమేష్, బండపల్లి రవీందర్, కుడికాల భవ్య శ్రీ, కుడికాల జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# 22న సర్పంచ్, వార్డుసభ్యుల పదవీ ప్రమాణ స్వీకారం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, డిసెంబరు 17 ప్రభాతవార్త :

ఈనెల 22వ తేదీన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డులుగా గెలుపొందిన అభ్యర్థుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఇందుకు సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించినట్లు ప్రకటన ద్వారా తెలిపారు.



# దేవాలయ పునఃనిర్మాణానికి రూ.1.20లక్షలు విరాళం

బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపురం గ్రామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కుడికాల రవి వారి మిత్రులు నజుక ప్రవీణ్ కుబేడే, ప్రవీణ్ శామరావు కుబేడే దంపతులు రూ.1.20లక్షలు విరాళం అందించారు.



బలార్షా జిల్లా చంద్రపూర్ రాష్ట్రం మహారాష్ట్ర వాస్తవ్యులైన నజుక ప్రవీణ్ కుబేడే, ప్రవీణ్ శామరావు కుబేడే దంపతులు మన రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయమునకు స్టీల్ గ్రిల్స్ మూడు ప్రక్కల, శివ సీత రామాంజనేయ దేవాలయములకు మూడు గ్రిల్స్ డోర్స్ విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను రూ. 1,20లక్షలు విరాళముగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

# శివాలయానికి రూ. రూ. 21వేల 116 విరాళం

కోరుట్ల, ప్రభాతవార్త :

రూ.3 కోట్ల వ్యయంతో అయ్యప్ప ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి కోరుట్ల వాస్తవ్యులు, అయ్యప్ప దీక్షాపరులు శ్రీ రాథోడ్ సంతోష్‌భారతి దంపతులు రూ. 21వేల 116/ విరాళం సమర్పించారు. శివాలయ నిర్మాణంలో మీరు తమవంతు సహకారం అందించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్లుగా గత పాలకులు మంత్రులతో శంకుస్థాపనలు చేసి రాజకీయ లబ్ధి పొందడానికే పరిమితమయ్యారని విమర్శించారు. వాస్తవంగా పనులు జరగని పరిస్థితిని మార్చి, మొదట రూ.5 కోట్లుగా ఉన్న భవన నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.7 కోట్లకు రీ ఎస్టిమేట్ చేయించి, శంకుస్థాపనతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు కుల బాంధవులు మాట్లాడుతూ, వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల్లో మున్నూరు కాపుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ గతంలో తమ కమ్యూనిటీకి తగిన ప్రాధాన్యం దక్కలేదని తెలిపారు. నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భవన నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లడం పట్ల సంతోషం వ్యక్తం



చేస్తూ, ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మానస రామప్రసాద్, విజయ లక్ష్మి సురేందర్ మరియు మున్నూరు కాపు పెద్దలు మంద ఐలయ్య, కటకం పెంటయ్య , గైనేని రాజన్ , కోరబోయిన సాంబయ్య, తోట వెంకన్న, దేవర కొండ విజయలక్ష్మి సురేందర్ , వేల్పుల మోహన్ రావు, పుప్పాల ప్రభాకర్, ఏనుగుల రాంప్రసాద్, కొత్త దశరథం, సాయిని రవీందర్ , పాటి శ్రీనివాస్ , మందాటి మహేందర్ , కనుకుంట్ల రవి కుమార్ , కందుల సృజన్ , పెరికారి శ్రీధర్ , పెంచాల గోపాల్ , బక్కి రాజ్కుమార్ , మాడిశెట్టి రాజకుమార్, సతీష్ , పుప్పాల రజిని కాంత్ , కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంక్షేమానికి అండగా ఉంటా

**నిర్ణీత గడువులోగా మున్నూరు కాపు భవనాన్ని పూర్తి చేయాలి**

**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, మున్నూరు కాపు సంక్షేమ సంఘానికి అండగా ఉంటానన్నారు. గత పదేళ్లుగా కేవలం శంకుస్థాపనలకే పరిమితమైన ఈ భవన నిర్మాణాన్ని తమ ప్రభుత్వ హయాంలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ భవనం జిల్లా మున్నూరు కాపు సోదరులకు ఒక కీలక మైలురాయిగా నిలవడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడేలా ఆధునిక సౌకర్యాలతో నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కమిటీ కన్వీనర్గా ఇ.వి. శ్రీనివాస్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, భవన నిర్మాణ కన్వీనర్గా తనను నియమించినందుకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, అలాగే వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవన నిర్మాణాన్ని నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంద ఐలయ్య, కటకం పెంటయ్య , గైనేని రాజన్ , కోరబోయిన సాంబయ్య, తోట వెంకన్న, దేవర కొండ విజయలక్ష్మి సురేందర్ , వేల్పుల మోహన్ రావు, పుప్పాల ప్రభాకర్, ఏనుగుల రాంప్రసాద్, కొత్త దశరథం, సాయిని రవీందర్ , పాటి శ్రీనివాస్ , మందాటి మహేందర్ , కనుకుంట్ల రవి కుమార్ , కందుల సృజన్ , పెరికారి శ్రీధర్ , పెంచాల గోపాల్ , బక్కి రాజ్కుమార్ , మాడిశెట్టి రాజకుమార్, సతీష్ , పుప్పాల రజిని కాంత్ , తోట పవన్, కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్లో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ డే

**కాజిపేట్ డిసెంబర్17(ప్రభాతవార్త)**

పెన్షనర్ డే సందర్భంగా కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్లో రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,దేశ అభివృద్ధికి తమ జీవితాన్ని అంకితం చేసిన పెన్షనర్ల సేవలు అమూల ్యమని,పేరొ ్కన్నారు.ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగుల కృషి వల్లే నేడు వ్యవస్థలు బలంగా నిలబడ్డాయని అన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా సమాజానికిమార్గనిర్దేశకులుగా ఉండే పెన్షనర్ల అనుభవం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ పెన్షనర్లను ఎమ్మెల్యే సత్కరించి, వారికి




శుభాకాంక్షలు తెలియజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన ఆయన, తమ సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయ శ్రీరజాలి ,డివిజన్ అధ్యక్షులు అజ్గర్ నాయకులు గుంటి కుమార్,సిరిల్ లారెన్స్,ఇప్ప శ్రీకాంత్,మధు,సమ్మయ్య,పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నూతన సర్పంచ్ కొర్ర గోపాల్



**భీమదేవరపల్లి: (ప్రభాతవార్త) డిసెంబర్ 17**

మండలంలోని నూతన గ్రామప ంచాయతీ గా ఏర్పడిన వీరభద్ర నగర్ సర్పంచ్ గా విజయం సాధించిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిశారు. మంత్రి నూతన సర్పంచ్ కొర్ర గోపాల్ , వార్డు సభ్యులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్తఫాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనబోయిన కుమార్ స్వామి , తదితరులు ఉన్నారు.

## పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

**ప్రభుత్వాలు ఇచ్చే దయా ధర్మం కాదు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈ. నరసింహారెడ్డి**

**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



బుధవారం 17 డిసెంబర్ జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ హనుమకొండ జిల్లా శాఖ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు పెన్షన్ సాధించిన మహానుభావుడు ధర్మ స్వరూప్ నకారా యొక్క ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఈ. నరసింహారెడ్డి మాట్లాడుతూపెన్షనర్లకు అతి పెద్ద పండుగ డిసెంబర్ 17 నేషనల్ పెన్షనర్స్ డే అని, పెన్షనర్స్ చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిన గౌరవ సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం పెన్షన్ అంటే బిక్ష కాదు పెన్షన్ అంటే ఉద్యోగి హక్కు ప్రభుత్వాలు ఇచ్చే దయా ధర్మం కాదు." అని జస్టిస్ వై. వి. చంద్రచూడ్, సుప్రీమ్ కోర్ట్ చీఫ్ జస్టిస్ ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం 17 డిసెంబర్ 1982లో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అని అన్నారు.ఉద్యోగులకు పెన్షన్ సాధించిన 17 డిసెంబర్ ను జాతీయ పెన్షనర్ల దినోత్సవంగా 1983 నుండి జరుపుకుంటున్నాము. భారతదేశంలో పెన్షన్ కోసం పోరాడి సాధించి పెట్టిన స్వర్గీయ నకారా కి, అధ్భుతమైన తీర్పునిచ్చి పెన్షనర్స్ అందరి మదిలిలో చిరస్థాయిగా నిలిచిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వై. వి.చంద్రచూడ్ కి సమావేశంలో పాల్గొన్నవారు అందరూ జోహార్లు అర్పించారు.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లందరు సకాలంలో పెన్షన్ పొందుతూ ప్రశాంత జీవనం గడపడం వెనుక స్వర్గీయ ధరమ్ స్వరూప్ నకార (డి.యస్. నకార)చేసిన కృషి, సాగించిన పోరాటం చిరస్మరణీయం. మన దేశంలో పెన్షన్ పొందుతున్న పెన్షనర్స్ కు ఆయన చిరస్మరణీయుడు అని అన్నారు. ఆనాడు సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై.వి.చంద్రచూఢ్ మరియు ఓ.చిన్నపురెడ్డి , హరూల్ ఇస్లాం ,వి.డి. తుల్జాపూర్కర్ , డి.ఏ. దేశాయి ఈ ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 వాటి పూర్వాపరాలను పరిశీలించి 1982 డిశంబర్ 17 న చారిత్రాత్మక మైన తీర్పును వెలువరించినది అని ఈ నరసింహారెడ్డి అన్నారు.కొత్త ఆశలు చిగురించాయి. భవిష్యత్ పై విశ్వాసం ఏర్పడి, నకార పెన్షనర్లకు ఆశాజ్యోతి గా చరిత్రలో నిలచిపోయారు అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సమ్మారెడ్డి, అసోసియేట్స్ అధ్యక్షుడు ఎల్. ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏం. సింగారెడ్డి, చీఫ్ అడ్వైజర్ రత్నాకర్, జ్యోతి, రమణి, ఆగయ్య, కందుకూరి దేవదాసు, తిరుపతి రెడ్డి, రాధ, ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎల్. ప్రభాకర్ రెడ్డి, వి.రాజిరెడ్డి కె. రమేష్, రాజ కొమురమ్మ, సుధాకర్ రెడ్డి, కిష్టయ్య, కుమారస్వామి, చందర్రావు, కృష్ణమూర్తి, శ్యామ్ రావు తదితరులు 150 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యుడి ఆశయ సాధనే నా లక్ష్యం

**డాక్టర్ తిప్పని సుధాకర్**

**భీమదేవరపల్లి: (ప్రభాతవార్త) డిసెంబర్ 17**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ప్రజా వైద్యులు స్వర్గీయ అప్పని సుధాకర్ ఆశయాలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన మేనల్లుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ తిప్పని సుధాకర్ స్పష్టం చేశారు. బుధవారం నాడు భీమదేవరపల్లి మండల కేంద్రంలోని సాయినగర్ బస్టాండ్ కూడలిలో స్వర్గీయ సుధాకర్ 25వ వర్ధంతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పని సుధాకర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, తన మేనమామ అప్పని సుధాకర్ గారు ఈ ప్రాంత ప్రజలకు అలుపెరగని వైద్య సేవలు అందించి అందరి హృదయాల్లో 'ప్రజా వైద్యుని'గా చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన చూపిన సేవా మార్గంలోనే నడుస్తూ, ఈ ప్రాంత ప్రజలకు వైద్య పరంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ డాక్టర్ సుధాకర్ సతీమణి రమాదేవి, ఆయన సోదరుడు కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఉమాపతి గారు పాల్గొని సుధాకర్ గారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ నివాళి కార్యక్రమంలో ముల్కనూర్ నర్సింగ్ హోమ్ వైద్యులు, స్థానిక నాయకులు మరియు భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు



# పంచాయతీ ఎన్నికల ఎఫెక్ట్

**ప్రైవేట్ పాఠశాలల బంద్ ప్రవేట్ స్కూల్ బస్సు లు ఎన్నికల విధులకు వినియోగించడంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించిన యాజమాన్యం**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త. డిసెంబర్ 17**

పంచాయితీ ఎన్నికలు పురస్కరించుకుని నాగార్జునసాగర్ పరిధిలో ప్రైవేటు పాఠశాలలకు రెండు రోజులు సెలవులు ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందిని, ఎన్నికల సామాగ్రిని తరలించడానికి ప్రైవేట్ పాఠశాలల బస్సు లు వినియోగించడంతో నాగార్జునసాగర్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు సెలవులు ప్రకటించాయి, నాగార్జునసాగర్ టౌన్ పరిధిలోని ప్రభుత్వ మరియు కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యధావిధిగా నడుస్తుండగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు మాత్రమే సెలవులు ప్రకటించడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంచాయితీ ఎన్నికలకు పాఠశాల బస్సు లు వినియోగించడంపై సామాజిక కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ చుట్టుపక్కల ప్రాంతాలలో పంచాయతీ ఎన్నికలు ముగిసిపోగా దేవరకొండ డివిజన్ పరిధిలో, మరియు కొన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుండగా, పంచాయతీ ఎన్నికలు లేని నాగార్జునసాగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రవేట్ పాఠశాల బస్సు లు ఎన్నికల విధులకు వినియోగించడం సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖ అధికారుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## ఘనంగా ధనుర్మాస మహోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 17:**

హాలియా మున్సిపాలిటీలోని భక్తాలయం స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస మహోత్స వములు సందర్భంగా 27 రోజులు పాటు నిర్వహించే అష్టాక్షరీ సహిత సుదర్శన నారసింహ హోమ కార్యక్రమాన్ని బుధవారం మొదటి రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం ఆరాధన, అర్చన, సేవా కాలం , తీర్థ ప్రసాద గోష్టి, అనంతరం విశ్వక్సే న ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం , అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లోక కళ్యాణ కోసం నిర్వహించే ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానాచార్యులు గోవర్ధన రాఘవాచార్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ ఆచార్య, భక్తులు చంద్రకళ, మహాలక్ష్మి ్మ, రమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల సర్పంచులు వీరే

**గుర్రంపోడు, ప్రభాత వార్త, డిసెంబర్ 17:**





మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు గుర్రంపోడు మండలంలో బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. గుర్రంపోడు మండలంలో 38 గ్రామ పంచాయతీలు ఉండగా ఐదు గ్రా మ ప ం చా య ్ ు తీ లు ఏకగ్రీవం కాగా 33 గ్రామ పంచాయతీలకు బుధవారం ఎన్నికలు జరిగాయి. మధ్యాహ్నం కౌంటింగ్ జరిగింది. కౌంటింగ్ లో విజేతలుగా జాల యాదయ్య (గుర్రంపోడు), మేకల రమణ సత్యనారాయణ ( ఆమలూరు), వెలగపూరి రాంబాబు రావు ( బొల్లారం), దాసరి ముత్తమ్మ వెంకటయ్య ( నడి కూడ), మారపాక శంకర్ ( కొప్పోలు ), మారపాక ఈశ్వరమ్మ ( చేపూరు ), జక్కల స్వప్న భాస్కర్ ( తెరాటి గూడెం), పిల్లి ఉమారాణి అభినయ్ ( మోసంగి), బైరెడ్డి సత్యనారాయణ( పాల్వాయి ) సూధిని సునీత జగదీశ్వర్ రెడ్డి( పిట్టలగూడెం ), గుండెబోయిన శారద కిరణ్ ( చామలేడు ), రామాంజనేయులు (తేనెపల్లి), చెవ్వ రమేష్ ( చామలోని భావి), ని ం గ ం ం య ు య (కోతులాపురం), మారపాక వసంతలక్ష్మి ్మ రాజశేఖర్ ( జూనూతుల), కంచర్ల యాదమ్మ ( తానేదారు పల్లి), మా రెడ్డి అలివేలు నరసింహారెడ్డి ( పాశం వారి గూడెం), గంగలి కృష్ణ( చింతగూడెం), వంగ కళమ్మ( కాల్వపల్లి ), వాడపల్లి శివ ( సుల్తాన్ పురం ), ముసుగు రాజలక్ష్మి ్మ ( కోయగూ ర వాణి బావి), వడిత్య రజిత జవహర్ లాల్( తేనెపల్లి తండా ),మేగావత్ మోహన్ నాయక్ (ఘాసీరాం తండా ), వడ్లమాల పుష్పలత ( జిన్నాయి చింత ),గోగుల యాదమ్మ (బ్రాహ్మణ గూడెం ), భీమనపల్లి శ్రావణి( ఉట్లపల్లి), గుండెబోయిన కళావతి( పోచంపల్లి), కామిశెట్టి విజయ రవి( వట్టి కోడు), బొడ్డుపల్లి రాజు( మునీం ఖాన్ గూడెం ),అందుగుల శ్రీనయ్య (మక్కపల్లి ), మల్లోజు రామాచారీ ( వెంకటాపురం), సల్వాది సరస్వతి(లక్ష్మి ్మదేవిగూడెం), మద్ది మాధవరెడ్డి (కాచారం ) లు సర్పంచులుగా గెలుపొందారు.



## ఈనెల18,19 విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం

**త్రిపురారం, డిసెంబర్ 17. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ220/132/33 కె.వి ఈ హెచ్ టి వి ఉపకేంద్రం నందు నిర్వహణ పనులు ఉన్నందున మండల కేంద్రం తో పాటు మాటూరు, నీలాయిగూడెం, పెద్దదేవులపల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాలకు ఈనెల18, 19 తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్న న్నట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయా విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల వివిధ కేటగిరీల వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి నాణ్యమైన మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ అధికారులు సిబ్బందికి సహకరించాలన్నారు.

## నేరేడుచర్ల మండలంలో గెలుపొందిన సర్పంచ్ లు వీరే

**..14 స్థానాలలో కాంగ్రెస్, 5 స్థానాలలో బి ఆర్ఎస్ మద్దతుదారుల విజయం**

**నేరేడుచర్ల డిసెంబర్ 17 ప్రభాతవార్త**







నేరేడుచర్ల మండలంలోమూడవవిడత బుధవారం జరిగినగ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి, మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను 3 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా కాంగ్రెస్ మద్దతుదారులు ఎన్నికయ్యారు, నేడు జరిగిన 16 గ్రామపంచాయతీలలో 14 కాంగ్రెస్, 5 బి ఆర్ఎస్ మద్దతుదారులు విజయం సాధించారు, బక్కయ్య గూడెం సర్పంచ్ గా శానం సుభద్ర, బోడల దిన్న వంగాల సుజిత, చిల్లేపల్లి కోడిద అపర్ణ, దాచారం చింతకుంట్ల వీరారెడ్డి, దిర్శించర్ల బుర్రి శీను, జానల్ దిన్న గజ్జి సరిత, కల్లూరు చలసాని మంజుల, కందుల వారి గూడెం ఊటుకూరి మాధవరెడ్డి, లాల్ లక్ష్మీ ్మపురం పర్వతం చిన్న వెంకన్న, మేడారం పారేపల్లి సత్యనారాయణ, ముకుందాపురం పల్లె ఎల్లమ్మ, పెంచికల్ దిన్న నర్సి ంగ్ చిన్న సోములు, రోళ్ల వారి గూడెం బానోతు విజయ, సోమవరం షేక్ రహీముద్దీన్, వైకుంఠపురం బెజ్జం భవాని, ఎల్లారం గెలుపొందారు

## మఠంపల్లి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ హవా.

**కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు 06, కాంగ్రెస్ 17, టిఆర్ఎస్ 03**

**మఠంపల్లి. డిసెంబర్ 17 ప్రభాతవార్త.**

మఠంపల్లి మండల వ్యాప్తంగా బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది మండలం మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా మూడు పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి మిగిలిన 26 పంచాయితీలలో జరిగిన ఎన్నికల్లో కేవలం మూడు పంచాయతీ స్థానాలకి టిఆర్ఎస్ పార్టీ పరిమితం కాగా 17స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందింది కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు6స్థానాల్లో గెలుపొందారు మిగిలిన 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందారు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నియోజకవర్గం కావడం నియోజకవర్గం లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు మండల వ్యాప్తంగా 89.97 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలో గెలుపొందిన విజేతలు వీరే. మఠంపల్లి ఏషమల్ల వీరలక్ష్మి ్మ కాంగ్రెస్, అవరేణి కుంట తండా భానుతు తేజ కాంగ్రెస్, కింది తండా మాలోతు జ్యోతి కాంగ్రెస్, అల్లిపురం భోగాల జ్యోతి కాంగ్రెస్, వర్ధాపురం వల్లపు దాసు రామ్మూర్తి గౌడ్ కాంగ్రెస్, బిలే నాయక్ తండ బానోతు రాముడు కాంగ్రెస్, చెన్నై పాలెం భూక్య రవీందర్ కాంగ్రెస్, కాల్వపల్లి తండా సక్రు నాయక్ కాంగ్రెస్, భీమ్లా తండా సదా సూత్ నాగు నాయక్ కాంగ్రెస్, మంచా తండా బానోతు భద్రమ్మ బాబు నాయక్ కాంగ్రెస్, కామంచికుంట తండా ధరావత్ గోవింద్ నాయక్ కాంగ్రెస్, జామల తండా బానోతు భాస్కర్ నాయక్ కాంగ్రెస్, పాత దొనబండ తండ బానోతు గామ కాంగ్రెస్, తుమ్మల తండా నీల కాంగ్రెస్, యాతవాకిళ్ళ కుక్కల కరుణా నాగరాజు కాంగ్రెస్, లాలి తండ బానోతు బాలు నాయక్ కాంగ్రెస్ రెబెల్ , గుండ్లపల్లి గుండా వెంకటరమణా బ్రహ్మారెడ్డి కాంగ్రెస్ రెబల్, గుర్రంపోడు మూడవత్ యంకు నాయక్, కాంగ్రెస్ రెబల్, బక్కమంతుల గూడెం ఇరిగెల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ రెబల్, సుల్తాన్ పూర్ తండా బానోతు నాగలక్ష్మి ్మ హరిచంద్ టిఆర్ఎస్, చౌటపల్లి బేత ప్రతాపరెడ్డి టిఆర్ఎస్, హనుమంతుల గూడెం కుక్కల వెంకన్న టిఆర్ఎస్,

## రోళ్లవారిగూడెం ఫలితాలలో ఉద్రిక్తత

**నేరేడుచర్లడిసెంబరు 17 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం రోళ్లవారిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. కాంగ్రెస్ బలపరిచిన బాణోతు విజయ 4 ఓట్లతో గెలుపొందింది. దొంగ ఓట్లతో గెలుపొందారంటూ బీఆర్ఎస్ నాయకులు ఆం దోళనకు దిగారు. పోలింగ్ సిబ్బంది, అధికారులు బ్యాలెట్ బాక్స్ లతో బయలుదేరగా వాహనాలు అడ్డు తగిలి ఆం దోళన చేయడంతో పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆందోళనకారుల వద్దకు వచ్చి నచ్చ చెప్పినా వినక పోవడంతో ఆందోళన కారులపై పోలీసులు లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. అనంతరం అధికారుల పోలీసు బలగాలతో బ్యాలెట్ బాక్స్ లనుతరలించారు.

## మేళ్ళచెరువు మండలంలో గెలుపొందిన సర్పంచులు

**మేళ్ళచెరువుడిసెంబర్17 ప్రభాతవార్త:**

మండలంలోని గ్రామపంచాయితీల లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. యర్రగట్టుతండ గ్రామపంచాయితీ సర్పంచ్గా సోమిరెడ్డి వీరారెడ్డి, వేపులమాధవరం సర్పంచ్గా కుక్కల కనకయ్య, వెల్లటూరు సర్పంచ్గా కాటిబోయిన భవానీసత్యనారాయణ, హేమ్లాతండా సర్పంచ్ భూక్యా అరుణారమేష్, జగ్గుతండ సర్పంచ్గా బాణోతు మంజులా సుధాకర్, కప్పలకుంటతండ సర్పంచ్గా భూక్యా శ్రీనివాసనాయక్, దుబ్బతండ సర్పంచ్గా బాణోత్ నైదా, నల్లబండగూడెం సర్పంచ్గా తోడేటి గోపికృష్ణ, యతిరాజాపురంతండ సర్పంచ్గా భూక్యా స్వామి, రామాంజనేయతండ సర్పంచ్గా లకావత్ సైదమ్మరాములు గెలుపొందారు. మేళ్ళచెరువులో, రామాపురంలో, రేవూరులో ఓట్లలెక్కింపు కొనసాగుతున్నది.

## కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

వారి కుటుంబానికి అండగా ఉంటాం.



**మంగపేట డిసెంబర్18 ప్రభాతవార్త.** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ,దనసరి.అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల. అశోక్ సూచనలమేరకు,, మంగపేట మండలంలోని దోమెడ కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వర్లుకి ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్ జరిగి హన్మకొండ లోని కీర్తన హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా,వారిని కలిసి స్వయంగా మంత్రిసీతక్కతో ఫోన్ మాట్లాడించి,మెరుగైన చికిత్స అందించ టానికి తోడ్పతామని మంత్రితో సిబ్బందితో మాట్లాడించిన ములుగు యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం. సుమన్ రెడ్డి, యూత్ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అరుణ్, ప్రాంజల్, జిల్లా యూత్ నాయకులు బిజ్జ కృష్ణ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

ధర్మసాగర్ డిసెంబర్ 17 ( ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లాధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధి రాంపూర్ గ్రామంలో యువతి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ధర్మసాగర్ పోలీసుల వివరాల ప్రకారం రాంపూర్ గ్రామానికి చెందిన ఆడెపు రమ రాజమోళి దంపతుల కూతురు ఆడెపుఅనూష(22) సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తుంది. అనూష ఒక యువకున్ని ప్రేమించి పెళ్లి చేయమని ఇంట్లో వాళ్లకు చెప్పింది. ఇరువురి ఇంట్లోవాళ్లు ఒప్పుకున్నారు. కానీ వరంగల్ కు చెందిన యువతి హైదరాబాద్లో హాస్టల్ లో ఉంటూ ఆత్మహత్య చేసుకుంది. ఆ ఆత్మహత్యకు అనూష ప్రేమించి యువకుడే కారణమని అక్కడి పోలీస్ స్టేషన్ లో అభియోగం కేసు ఉందిని అనూషకు తెలిసింది. అప్పటి నుండి అనూష మనోవేదనకు గురై ఇంట్లోనే ఉండేది. బుధవారం ఉదయం 7గంటలకు ఇంట్లోని వంట రూములో చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఆడెపు రమ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థి ఒడ్డేపల్లి చంద్రం ఘనవిజయం

**దామెర ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సింగరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి ఒడ్డేపల్లి చంద్రం అధిక మెజారిటీతో గెలిచారు ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ తన గెలుపు కారణమైన పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి తదితరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు. వారి తో పాటు ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని, గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడి గ్రామ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తా అన్నారు.

## సింగారం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానం.

**రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** రాజాపేట మండలం సింగారం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని శాల్వాలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు సర్పంచ్ కొండ ప్రమీల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ డే సందర్భగా ఈ మధ్య పదవి విరమణ పొందిన వారికి ఘన సన్మానం



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 17,ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన పెన్షనర్ల సంఘం యాదగిరిగుట్ట వారు బుధవారం పెన్షనర్స్ డే సందర్భంగా సంఘ కార్యాలయం నందు 85 సంవత్సరములు వయసు పూర్తి చేసుకున్న శ్రీ కుంతి పురం శేషాచార్యులు, ఇటీవల పదవీ విరమణ పొందిన ప్రధానార్చకులు లక్ష్మీనరసింహాచార్యులు వారికి ఘనంగా సన్మానము చేసారు.ఈ సమావేశమునకు అధ్యక్షులు వీ నరసింహారావు, కార్యనిర్వాక అధ్యక్షులు కే. బాల్ నర్సయ్య, ఉపాధ్యక్షులు హనుమంతరావు, రంగాచారి ఆంజనేయులు, గౌరవ సలహాదారులు శివకుమార్, చలమా చార్యులు, నరేందర్, గోపాల్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ యాదగిరి, కార్యవర్గ సభ్యులు బలరాం సింగ్,గుంటి యాదగిరి,మల్లారెడ్డి, సత్తయ్య, స్వామి, అంజయ్య, సత్యనారాయణ, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

## రాజ్ అండ్ రాజు అసోసియేట్స్‌కు దోచిపెడుతున్న లక్షల ఆదాయం

అధికారులు, పాలకవర్గానికి ముడుతున్న ముడుపులు....

కోట్లకు పడగలెత్తుతున్న ఎం. డి.కృష్ణ ఇతర అధికారులు.....

నేడు పాలకవర్గ సమావేశంలో చర్చించాలని రైతుల డిమాండ్....

**రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** నార్ మార్ట్బ్ యూనియన్ 192 వ పాలకవర్గ సమావేశం గురువారం హయత్ నగర్ మదర్ డైరీ కార్యాలయంలో జరుగుతుండగా పలు మోసాలు, కుంభకోణాలపై చర్చించి పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించే విధంగా తీర్మానాలు ఉండాలని పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం పలువురు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. స్కిమ్డు పాలపొడి కొనుగోలు, స్కిమ్డు పాల విక్రయం కేవలం రాజ్ అండ్ రాజ్ అసోసియేట్స్ కు కట్టబెట్టడం వెనక ఎండి పాలకవర్గం కుట్ర ఉందని దీంతో వ్యక్తిగత కమిషన్ల కోసం డైరీని మోసంతో అప్పుల్లోకి నష్టాల్లోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు. రైతులు విక్రయించిన పాల బకాయి బిల్లులు చెల్లించకుండా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే స్పందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## నీరుకుల్లా సర్పంచిగా తడక నీరజ శ్రీనివాస్

గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

సర్పంచ్ నీరజ శ్రీనివాస్



**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:** బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజశ్రీనివాస్ 372 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన గెలుపుకు కారణమైన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, కార్పొరేటర్ గద్దె బాబు, తెలంగాణ ఉద్యమ నాయకులు కత్తెరపల్లి దామోదర్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తరగల ప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జ్ బొజ్జ యువరాజ్ తదితరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు.వారితో పాటు తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,గ్రామ ప్రజల సాకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడి గ్రామంలో ప్రజా పాలన సాగించి, రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.




## సాయిశ్రీ వర్షిత్ విద్యార్థికి ఆర్థిక సహాయం..

మర్రిగూడ /మునుగోడు, డిసెంబర్ 17 :ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా నాయ కులు ద్దైద కృష్ణా రెడ్డి విద్యార్థికి ఆర్థిక సహాయం అందించారు. మునుగోడు మండల కేంద్రానికి చెందిన దుబ్బ విజయభాస్కర్ రాధ, కుమారుడు దుబ్బ సాయిశ్రీ వర్షిత్ 2025 విద్యా సంవత్సరంలో వృత్తి విద్య కోర్సు (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) లో 1000కి 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన సందర్భంగా ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ద్దైద కృష్ణా రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే పార్టీ నాయకులు పెరిక రాంబాబు, నరసింహులు విద్యార్థి స్వగ్రామమైన మునుగోడు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చేరుకుని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో విద్యార్థి ఉన్నత చదువులకు అవసరమైన ఏ సహాయం వచ్చినా ముందుండి చేస్తానని కృష్ణా రెడ్డి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నూతన కమిటీ ఎన్నిక

నాంపల్లి,17 డిసెంబర్, ప్రభాతవార్త:



నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు)నూతన కమిటీని బుధవారం నాంపల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) మండల అధ్యక్షులు రేవల్లి యాదయ్య సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గ్రామ కమిటీ అధ్యక్షునిగా వాస్పాక గోవర్ధన్ ,ఉపాధ్యక్షులు జింకల వెంకటయ్య ,కార్యదర్శి గుర్రం ఆంజ నేయులు, సహాయ కార్యదర్శి సన్నాయిల వెంకటయ్య, కోశాధికారి కాంసెట్టి శంకర్‌ను ఎన్నుకున్నారు.కమిటీ మెంబర్లుగా శెట్టిపల్లి రామస్వామి,లింగం యాదయ్య ,రెడ్డి మల్ల ముత్యాలు లను ఎన్నుకోవడం జరిగింది.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం..

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17

పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రురు బ్లాక్ తొర్రురు, పెద్దవంగర, రాయపర్తి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్‌లను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17



అక్కెనపల్లి గ్రామానికి చెందిన అక్కేనపల్లి వినోద మృతి కి చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో 50000 ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది ఆర్థిక సహాయం అంధిచిన వారిలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ చంద్రశేఖర్. మాజీ ఎంపీటీసీ కుమారస్వామి.బీ ర్ స్ సినియర్ నాయకులు గాయం శ్రీధర్ రెడ్డి. తండ్రి నారాయణరెడ్డి. గాయం శ్రీధర్ రెడ్డి. తండ్రి బిక్షం రెడ్డి. ఉపసర్పంచ్ మిడిదొడ్డి లక్ష్మమ్మమ గుడిసె ఇమయ్య ముద్దం నవీన్ పడమటింటి సత్యనారాయణ కొమ్ము అనిల్ మచ్చ సురేష్ బాకి మధు చల్ల సత్యనారాయణ మంద గిరి షేక్ షరీఫ్ మర్రి శ్రీనివాస్ యాదవ్ అక్కెనపల్లి శ్రవణ్ కి ఆర్థిక సహాయం అందచేసి తమ్మ ప్రగాఢ సానుభూతి నీ తెల్పడం జరిగింది.

# విశ్రాంత సమయంలో సమాజసేవలో పాల్గొనండి

బోళ్ల వెంకటరెడ్డి,



**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17** అఖిల భారత పెన్షనర్స్ డే సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో స్థానిక నకిరికల్ పెన్షనర్స్ కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతోపాటు ప్రతి సభ్యునికి చేనేత టవల్ తో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి ఒక్కరికి చేనేత శాలువాతో సత్కరించి, విశ్రాంత సమయంలో సమాజ సేవలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ మండల కేంద్రంలో పెన్షనర్స్ సంగం విశిష్టమైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి సంఘం ఉందని భరోసాను కల్పిస్తుందని తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ వారు నిండు నూరేళ్ల ,సుఖ సంతోషాలతో, ముని మనవళ్లతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అధ్యక్షులు పాపిరెడ్డి కందాల పాపిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి వీరమల్ల రవీందర్ ,కార్యవర్గ సభ్యులతో పాటు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి 23న జరిగే కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ పుచ్చకాయల వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు మారపాక నరసయ్య, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, సమన్వయకర్త జటావత్ జవహర్లాల్ నాయక్ ,సమన్వయ కర్త పల్లె శ్రీనివాస్ గౌడ్ కన్న్యు బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారూ.

# సోమల గడ్డ సర్పంచ్ నాగమణి సన్మానించిన సీతక్క

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని సోమలగడ్డ గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన తట్ర నాగమణి భీమయ్య లను మంత్రి సీతక్క బుధ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన అభివృద్ధితో కూడిన పరిపాలనను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ మరియు సోమలగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శాపల్లి సర్పంచ్ ఘనంగా పూజలు

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17



నార్కట్ పల్లి స్ఫూర్తి కాలేజి దగ్గర అశోక్ స్వామి నిర్మాణంచేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం శాపల్లి గ్రామ సర్పంచ్ ఏరుపుల మంజుల స్వామి ఉప సర్పంచ్ గోలి సాగర్ రెడ్డి శాపల్లి మాజీ సర్పంచ్ సిద్దగోనిస్వామిగౌడ్ నూతనం గా సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమాలు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గురిజ అశోక్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులు. ఆ ద్వర్యంలో శ్రీ గణపతి ఆంజనేయ స్వామిశ్రీ రేణుక ఎల్లమ్మ కాళీ మాత కాశీ విశ్వనాథ స్వామి కాళభైరవ స్వాములకు పంచామృత అభిషేకం నూతన పట్టు వస్త్రాలు అష్టోత్తర శతనామావళి పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో శాపల్లి సర్పంచ్ ఏరుపుల మంజుల స్వామి మరియు ఉపసర్పంచ్ గోలి సాగర్ రెడ్డి మాట్లాడు తూ మేము ఈ దేవాలయం దగ్గరకు వచ్చి అమ్మవారిని దర్శించుకుని నామినేషన్ వేసినాము అనుకున్నట్టుగా మేము విజయం సాధించిన్నాము.ఈ గుడికి ఎంత కర్చు అయిన మేము గుడి మొత్తానికికలర్ వేపిస్తాము అంతే కాకుండా గుడి అభివృద్ధి కి సహకరిస్తాము అని అన్నారు. ఈకార్యక్రమంలో గురిజ రామ చంద్రుడు గురిజక్రాంత్రి సంధ్య శివాని ఉపేందర్ చారి మహేష్ శాపల్లి గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా.. అన్నదానం గొప్ప..

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17



అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి అన్నారు. నార్కట్పల్లి ప్రముఖ వ్యాపారవేత బండారు శ్రీనివాసులు గీతా దంపతులు తమ కుమారుని మణికుమార్.జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిత్యం అయ్యప్పలకు అన్నదానం భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నామని.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న అందరికీ ప్రత్యేక అభినందనలు వారన్నారు ఈ కార్యక్రమంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న బూరుగు సంతోష్. ఈసం బాలరాజు. జయరాజు. పసునూరి దయాకర్. పబ్బతి ప్రసాద్. నల్లగొండ శ్రీనివాసులు. మంచి కంటి శ్రీనివాసులు. సంతోష్. బండారు సుధీర్. తదితరులు పాల్గొన్నారు.

# మాట కాదు... కార్యరూపం

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17



స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా సర్పంచ్ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు నామినేషన్ వేసినప్పుడు గ్రామానికి వాగ్దానం ఇచ్చింది మాట కాదు కార్యారూపం అని సర్పంచ్ రేగటి రజిత వెంకట గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలో ఎన్నికలలో తనను గెలిపించిన సందర్భంగా గడప గడపకు తిరిగి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ తను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి ఇచ్చిన మాటలు ప్రకారం అభివృద్ధి కొరకు ఎలాంటి కష్టాలు వచ్చినా కృషి చేస్తానని వారన్నారు. మా తమ్ముడు రేగట్టి రాజగోపాల్ రెడ్డి స్వయంగా దగ్గరుండి పనులను నిర్వహిస్తున్నారని తనకు కూడా ప్రత్యేక అభినందనలు అని ఆయన వారు అన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైంది : చిరుమర్తి

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17





నూతన సర్పంచ్ లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యనకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించిన సర్పంచ్ మరియు వార్డు మెంబర్ లు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఆయన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా చిలుమర్తి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం స్టార్ట్ అయిందని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికలలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అవుతుందని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో రామన్నపేట మండలంలోని బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయి కుమార్, లక్ష్మాపురం సర్పంచ్ పులిపలుపుల సునీత వీరస్వామి, పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్,కుంకుడుపాముల సర్పంచ్ గొలుసుల సత్తయ్య లను ఆయన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కట్టంగూరు మేజర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ ముక్కాములశేఖర్ శ్యామల,చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి సర్పంచ్ బత్తుల లక్ష్మీ ప్రసన్న లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు..

# రాజగోపాల్ రెడ్డిని కలిసిన చెరువుగట్టు సర్పంచ్..

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17



స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేత గారి కృష్ణ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. తాను గెలుపుకు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.కోమటిరెడ్డి వెంకటరెడ్డి. సాకారంతో ఘన విజయం సాధించానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నేతగాని కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడుసు శశిధర్ రెడ్డి స్వామి. రేగట్ట నవీన్ రెడ్డి. వారాల రమేష్. రేగట్టి నరసింహారెడ్డి. మరియు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభిమానులను అలరించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### ఉత్కంఠ పోరులో జిఎంఆర్ 11 జట్టు విజయం

### మ్యాచ్ ను తిలకించేందుకు తరలివచ్చిన క్రీడాభిమానులు

### ప్రైజ్ మనీ ఎన్పిఎల్6 కు అందజేసిన రెండు టీములు



**నల్గొండ టౌన్ డిసెంబర్ 17, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్పిఎల్6 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఉత్సాహభరితంగా సాగుతున్నాయి ఈ టోర్నమెంట్లో భాగంగా బుధవారం గుమ్ముల మోహన్ రెడ్డి బుర్రి శ్రీనివాస్ రెడ్డి (జిఎంఆర్11 బిఎస్ఆర్11) రెండు టీంల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు ఈ టోర్నమెంట్ ను తిలకించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో ఎన్జీ కళాశాలకు తరలివచ్చారు. రెండు టీంల మధ్య టోర్నమెంట్ జరుగు తున్నంత సేపు ఈలలు, కేకలతో క్రీడాభిమానులు ఉత్సాహంగా గడిపారు. జిఎంఆర్11 కెప్టెన్ గుమ్ముల మోహన్ రెడ్డి, బిఎస్ఆర్11 కెప్టెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు బ్యాటింగ్ వెళ్ళినప్పుడు, బౌలింగ్ చేసినప్పుడు జిఎంఆర్, బిఎస్ఆర్ అంటూ నినాదాలతో ఎన్జీ కళాశాల ప్రాంగణమంతా మార్మోగింది రెండు టీంల క్యాప్టెన్లు, క్రీడాకారులు అక్కడికి వచ్చిన వారినంత తమ ఆటతో ఎంతో ఉత్సాహపరిచారు. ఉత్కంఠ భరితంగా ఈ మ్యాచ్లో జిఎంఆర్11 జట్టు బిఎస్ఆర్11 జట్టుపై ఆరు రన్స్ తేడాతో గెలుపొందింది మొదట బ్యాటింగ్ కు దిగిన జిఎంఆర్ 11 టీం 10 ఓవర్లలో 97/2 రన్స్ చేసింది. ఆ తర్వాత 98 రన్స్ టార్గెట్ తో బ్యాటింగ్ చేసిన బిఎస్ఆర్11 టీం 91/2 రన్స్ చేసింది. అనంతరం గెలుపొందిన బిఎస్ఆర్11 టీం, రన్నర్ గా నిలిచిన బిఎస్ఆర్ 11 టీంకు నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డిలు షీల్డ్, నగదు బహుమతులు అందజేశారు. స్పాన్సర్స్ అందజేసిన నగదు బహుమతిని రెండు టీంల కెప్టెన్లు ఎన్పిఎల్6 ఆర్గనైజర్స్ కు అందజేశారు. ఈ సందర్భంగా నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. క్రీడాభిమానులలో మరింత ఉత్సాహం నింపేందుకే బిఎస్ఆర్11 జిఎంఆర్ 11 టీంల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు పేర్కొన్నారు... రెండు టీంలలో ప్లేయర్స్ మంచిగా ఆడారని అన్నారు. ఈ సందర్భంగా స్పాన్సర్స్ భాగ్య శ్రీను, సయ్యద్ సమద్, జూలకంటి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ప్రదీప్ నాయక్, శ్యాంసుందర్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, బోనగిరి ప్రభాకర్, ఆలకుంట్ల మోహన్ బాబు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సయ్యద్ సమద్, ఇబ్రహీం, కరుణాకర్ రెడ్డి, బషీర్, బొజ్జ శంకర్, సమీ, పాలకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# ఐద్వా 14వ జాతీయ మహా సభలను జయప్రదం చేయండి

### ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు..తుమ్మల పద్మ





నల్గొండ రూరల్ డిసెంబర్ 17, ప్రభాతవార్త: నల్లగొండ పట్టణంలోని పానగల్లు ఒకటి, రెండు వార్డులలో మహిళల సమస్యలను అడిగి తెలుసు కుంటూ ఐద్వా జాతీయ మహా సభల గురించి ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షు రాలు తుమ్మల పద్మ మాట్లా డుతూ.. మహిళలపై బాలి కలపై హత్యలు అత్యా చారాలు నేటికీ పెరిగి పోతున్నాయని అన్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా కూడా రోజురోజుకీ అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, డ్రగ్స్, మద్యం మత్తులో నేరాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయాని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం కింద ఇస్తానని చెప్పి ఇప్పటికి కూడా ఇవ్వలేదని, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం లాంటి ప్రవేశపెట్టిన పథకాలను ఇప్పటివరకు ఇంప్లిమెంట్ చేయలేదన్నారు. ఆసరా పెన్షన్ 4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చినారు కానీ అమలు చేయకపోవడం వలన పెరిగిన నిత్యవసర సరుకుల భారాన్ని భరించలేక ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసినారు. మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా వెనకబడి పోతున్నారు సరైన తిండి తినలేక గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురవుతున్నారు. నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ పట్టణ కమిటీ సభ్యురాలు బుజ్జమ్మ, విజయలక్ష్మి, మోనిక, జ్యోతి పాల్గొనడం జరిగింది.

# చింతపల్లి మండలంలో కాంగ్రెస్ హవా

### ప్రశాంతగా జరిగిన ఎన్నికలు ...

### నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం





**చింతపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త:** మూడవ విడత ఎన్నికల్లో భాగంగా చింతపల్లి మండలంలో 36 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా33 గ్రామాలలో పోలింగ్ బుధవారం ప్రశాంతంగా నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థులు గా 88 మంది పోటీచేయగా 268 పోలింగ్ బూతులు, 294 మంది ప్రిసైడింగ్ అధికారులు, 354 మంది ఓపిఓ లు, 33 మంది స్టేజ్ అధికారులతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.. పోలింగ్ బూతుల వద్ద 144 సెక్షన్ నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల వారీగా గెలుపొందినవారు.. చింతపల్లి కాసారాపు శ్వేతా కాంగ్రెస్ వింజమూరు యాది గౌడ్ కాంగ్రెస్ అనాజిపురం ముదిగొండ ప్రేమలత టిఆర్ఎస్ బోత్య తండా రమావత్ అలివేలు టిఆర్ఎస్ చాకలిషేరు పల్లి మాచర్ల శ్రీశైలం టిఆర్ఎస్ దేన్య తండా రామావత్ కొండల్ టిఆర్ఎస్ ధైర్యపురి తండ రమావత్ అనిత టిఆర్ఎస్ గడియ గౌరారం ఊజ్జిని హేమలత ఇండిపెండెట్ గోడుకొండ్ల కేశగోని వెంకటయ్య ఇండి పండెంట్ గొల్లపల్లి ఆనంతుల శ్రీను కాంగ్రెస్ హరిజన పురం తంగేళ్ల రామ కృష్ణ కాంగ్రెస్ ఉమ్మంతాలపల్లి వంగాల స్రవంతి బి ఆర్ఎస్ కృష్ణరాయన పల్లి గోడ్డటి సంతోష కాంగ్రెస్ కురంపల్లి కట్ట మహేష్ ఇండిపండేట్ కురుమేడు కంబాలపల్లి చెన్నమ్మ టిఆర్ఎస్ మదనాపురం జంగిటి విజయలక్ష్మి కాంగ్రెస్ ఎం మల్లెపల్లి ముద్దం మల్లేష్ కాంగ్రెస్ నసర్లపల్లి పంబలి వెంకటయ్య కాంగ్రెస్ నెల్వలాపల్లి ఆవుల నాగేశ్వరి కాంగ్రెస్ పాలెం తండా నేనామత్ లక్ష్మీ కాంగ్రెస్ పీకమల్లేపల్లి గార్లపాటి అబ్బయ్య టిఆర్ఎస్ పోలేపల్లి రాంనగర్ దొంతగోని యాదమ్మ కాంగ్రెస్ ప్రశాంతపురి తండా కేతావత్ శ్రీను కాంగ్రెస్ రాయినిగూడెం కురుమేటి హరికృష్ణ టిఆర్ఎస్ రోటి గడ్డ తండా నేనావత్ రాజు కాంగ్రెస్ సాయి రెడ్డిగూడెం గండేంటి వెంకటయ్యటిఆర్ఎస్ తీదేడు ఉల్వాల స్వప్న టిఆర్ఎస్ తిరుమలాపురం కిషన్ రావు ఉజ్జిని టిఆర్ఎస్ ఉమ్మాపురం కేశగొని యాదమ్మ కాంగ్రెస్ ఉప్పరపల్లి మెండే వెంకటయ్య కాంగ్రెస్ వర్కాల కురుమేటి పుష్పలత కాంగ్రెస్ ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలు... మల్లారెడ్డిపల్లి నల్ల సుమి త బాలాజీ తండా రమావత్ సరిత కాంగ్రెస్ జరుకుల తండా జరుపుల రాంలాల్ కాంగ్రెస్ తక్కలపల్లి మెండేపు అంజయ్య కాంగ్రెస్ గెలుపొందిన వారికి గ్రామాలలో బ్రమ్మరదం పడుతూ శుభాకాంక్షలు తెలియచేసారు...

# మహా పడిపూజ పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆలేరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం లో, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహా పడిపూజలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. కార్యక్రమం మొత్తం భక్తుల "స్వామియే శరణమయ్యప్ప" అనే శరణుఘోషతో ఆలేరు పట్టణం భక్తిమయంగా మారింది. మహా పడిపూజ విజయవంతంగా ముగిసిన సందర్భంగా నిర్వాహకులు, భక్తులు సంతృప్తి వ్యక్తం చెశారు. ఈ కార్యక్రమం లో మైల వెంకటేష్, మల్లెల శ్రీకాంత్, ఎగ్గిడి శ్రీనివాస్, రవి, కర్రే అజయ్, జహంగీర్, అఖిల్, జెట్టా సిద్దులు, చిన్నం యాదగిరి, ముదిగొండ శ్రీకాంత్, పోరల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# డిండి సర్పంచ్ గా నల్లగంతుల రవి



**డిండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త,** మండల కేంద్రమైన డిండి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా ఇండిపెండెంట్ అభ్యర్థి నల్లగంతుల రవి విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన డిండి ఎన్నికల ఫలితాల్లో నల్లగంతుల రవి 1413 ఓట్లు సాధించి తన సమీప అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వావిళ్ళ సలయ్య పై 333 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 3417 ఓట్లు పోలుకాగా ఇండిపెండెంట్ గా పోటీ చేసిన నల్లగంతుల రవికి 1413 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వావిళ్ళ సలయ్య కు 1102 ఓట్లు, టిఆర్ఎస్ అభ్యర్థి గిరిమోని శ్రీనుకు 902 ఓట్లు పోలయ్యాయి. డిండి మండల కేంద్రానికి చెందిన నల్ల గంతుల రవి అనూహ్యంగా ఇండిపెండెంట్ గా పోటీ చేసి కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులను ఓడించి విజయం సాధించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నల్లగంతుల రవి సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందారు.

# మా పాత్ర లేకుండానే ఉపసర్పంచ్ ఎన్నిక

**రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** మమ్మల్ని సంప్రదించకుండానే మా పాత్ర లేకుండానే దౌర్జన్యంగా ఉపసర్పంచ్ ఎన్నిక చేశారని మండలంలోని బొందుగుల వార్డ్ మెంబర్లు ఆరోపించారు. ఈ మేరకు వారు సమావేశం ఏర్పాటు చేసుకొని పత్రిక ప్రకటన ఇచ్చారు. బిజెపి నుంచి నలుగురు వార్డు మెంబర్లమైన ఒకటి, మూడు, ఐదు, ఏడవ వార్డు, ఇండిపెండెంట్ మెంబర్లైన ఎనిమిది, 12వ వార్డు మెంబర్లను మాకు తెలియకుండానే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారని అన్నారు. వెంటనే విచారణ చేయాలని వార్డ్ మెంబర్లు మర్ల శ్రీను, గొల్లూర్ పుష్ప, ముక్క శ్రీధర్, పుట్ట చంద్రశేఖర్, గోపగాని వెంకటేశం, శీలం గాళ్ళమ్మలు కోరారు. విచారణ చేసి న్యాయం చేయాలని వారు కోరారు.






# గ్రామ అభివృద్ధికి సహకారం

**బీబీనగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

మండలంలోని నెమురగోముల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతన గా ఎన్నికైన సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ, ఉపసర్పంచ్ పాలకూర సాయికుమార్ గౌడ్ లతోపాటు వార్డు సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి,



పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిచెలిమే మల్లేష్, నాయకులు సంకురి కృష్ణ, వార్డు సభ్యులు కురిమిండ్ల కృష్ణారెడ్డి, పొగాకు కృష్ణ, కొలిచెల్మే అండాలు, కడారి దయానంద్, వంగూరి మమత మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గానికి ఘనంగా సన్మానం

**బీబీనగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టి జిల్లా నాయకులు కాసుల అంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా బీబీనగర్ గ్రామపంచాయితి సర్పంచ్ గా ఎన్నికయిన పంజాల శ్రీనివాస్ గౌడ్ గారిని ,ఉపసర్పంచ్ గోలి నరసింహా రెడ్డి నాతోపాటు ఎన్నికయిన వార్డుసభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాసుల అంజనేయులు గౌడ్ మాట్లడుతూ ప్రజలు గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని నమ్మి ,అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పాలకవర్గంపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బీబీనగర్ గ్రామాన్నీ ఆదర్శ గ్రామంగా నిలబెట్టడంలో గ్రామపంచాయితి పాలకవర్గం హోహార్నిశలు కృషి చేయలని సూచించారు. గెలుపులో కీలకంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టి



కార్యకర్తలకు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు గోలి నరేందర్ రెడ్డి,మండల మాజి కోఆప్షన్ సబ్యులు ఎండి .అక్బరు, వార్డ్ సభ్యులు పంజాల ప్రవీణ్, శ్రీశైలం,అకుల రాజ్యలక్ష్మి ర్ర రవి,కాసుల వరలక్ష్మి ర్ర మహెష్ గౌడ్,రొడ్డ యమున,సోమ శివ కుమార్,పిట్టల శ్యామల శ్రీనివాస్, నాయకులు గోలి సంతోష్ రెడ్డి, గణేశ,పంజాల లాలయ్య రొడ్డ శ్రీనివాస్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకానున్న కేటీఆర్

**భువనగిరి రూరల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**



:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించనున్న బిఆర్ఎస్ జిల్లా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నట్లు స్థానిక మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా ఆత్మీయ సమావేశం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, ఏవి కిరణ్,బిఆర్ఎస్ నాయకులు కొలుపుల అమరేందర్, ఖాజా మొయినుద్దీన్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామ ప్రథమ పౌరులు వీరే

**మోత్కూర్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మోత్కూర్ మండలం 17 తారీకు బుధవారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. రాగి బావి గ్రామ సర్పంచ్ గా బి ఆర్ఎస్ అభ్యర్థి మెండు శ్రీవాణి సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 120 ఓట్లతో గెలుపొందగా పనకబండ గ్రామ సర్పంచ్ గా బి ఆర్ఎస్ అభ్యర్థి లోతుకుంట రేణుక సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 80 ఓట్లతో గెలుపొందారు. అనజిపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి వెంకటయ్య గౌడ్ సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై 673 ఓట్ల మెజార్టీ రాగా దాచారం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కర్ణ జ్యోతి 750 ఓట్ల మెజార్టీతో బి ఆర్ఎస్ పై విజయం సాధించారు. పాలడుగు సర్పంచ్ గా ఇండిపెండెంట్ అభ్యర్థి బీఆర్ఎస్ బలపరిచిన అంతటి భగవంతు కాంగ్రెస్ అభ్యర్థిపై 168 ఓట్ల మెజార్టీ సాధించారు. ముషిపట్ల గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పైల నర్సి రెడ్డి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 400 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సదర్శాపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బీఆర్ఎస్ బలపరిచిన మోనుకుంట నీలకంఠం గౌడ్ సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 113 ఓట్లు మెజార్టీతో గెలుపొందగా, పాటిమట్ల గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి బండ రమా విజయ రెడ్డి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 41 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పొడిచేడు గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ వంగాల సత్యనారాయణ బలపరిచిన జిట్ట సైదులు సమీప రెబల్ అభ్యర్థులపై విజయం సాధించాడు.

# ఎమ్మెల్యేకు చుక్కలు చూపించిన కాంగ్రెస్ కార్యకర్తలు

**మోత్కూర్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ బలపరిచిన పాలడుగు, సదర్శాపురం, గ్రామ సర్పంచులను కాంగ్రెస్ కార్యకర్తలు వ్యతిరేకించి రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి బీఆర్ఎస్ మద్దతు తీసుకొని సర్పంచ్ను గెలిపించుకున్నారు. రెండు మేజర్ గ్రామపంచాయతీలలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు మొదటి నుంచి పార్టీకి పనిచేసిన కాంగ్రెస్ మద్దదారులకు ప్రజల మద్దతుతో, టిఆర్ఎస్ మద్దతు గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి మరియు ఎమ్మెల్యే వ్యతిరేకంగా కార్యకర్తలు గట్టి నిర్ణయం తీసుకున్నారని కార్యకర్తల ప్రభాతవార్తతో తెలిపారు. పార్టీకి ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకోకపోక ఒంటెద్దు పోకడలకే ఇది నిదర్శనం అని అన్నారు. మరియు రాగి భావి పనకబండ గ్రామంలో కాంగ్రెస్ ను ఓడించి బీఆర్ఎస్ సర్పంచులు గెలిపించుకున్నారు. ఎమ్మెల్యే సొంత మండలం అయిన అడ్డగూడూరు మండలంలోని అడ్డగుడురు గ్రామ సర్పంచ్ గా బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని ఎమ్మెల్యేకు చుక్కలు చూపించారు.

# న్యాయవాదుల సంక్షేమానికి ఐఏఎల్ కృషి

**.... కోదాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



న్యాయవాదుల సంక్షేమానికి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లయర్స్ కృషి చేస్తుందని ఆ సంఘ కేంద్ర కమిటీ సభ్యుడు ఒరుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల నరసింహారావులు తెలిపారు. బుధవారం పట్టణం లోని కోర్టు ఆవరణలో ఐఏఎల్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుతం న్యాయవాదులకు అందుతున్న నగదు రహిత వైద్య సేవలు 2 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచి కుటుంబ సభ్యులందరికీ వర్తింపజేయాలని, మరణించిన న్యాయవాది కుటుంబానికి ప్రభుత్వం అందించే 10 లక్షల రూపాయల సహాయాన్ని 20 లక్షల రూపాయలకు పెంచడంతోపాటు సీనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శరత్ బాబు, హనుమంతరావు, చలం, శ్రీధర్, కెవి, నవీన్, దావీద్, మురళి, బాలయ్య, నాగరాజు, మంద వెంకటేశ్వర్లు, కోదండపాణి, ఏజిపి సంపేట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రావలసిన 8500 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**వలిగొండ డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్ల గోర్ల మోడీ రాందేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,50, లక్షల ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు.ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదువుకునే ప్రతి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి. సంక్షేమ వసతి గృహాలకు సొంతభవనాలు నిర్మించాలి. 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జిలకల కృష్ణ, డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, ఎడ్ల మహాలింగం యాదవ్, చల్ల మనీల్,బోళ్ల ఐలయ్య, ఉదయ్, మచ్చేందర్, చింటూ, మచ్చేస్, శ్రీలత, శ్రీలక్ష్మి ర్ర, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయరావుపేటలో వనసగా సర్పంచ్ గా భార్యాభర్తలు

**బీబీనగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**



మండలంలోని రాయరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా వరుసగా రెండు పర్యాయాలు ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు చేయడం జరిగింది. రాయరా పేట గ్రామం గత పంచాయతీ ఎన్నికల్లో బీసీ మహిళకు రిజర్వేషన్ రాగా, బీఆర్ఎస్ పార్టీకి చెందిన అప్పటికే ఉప సర్పంచ్ గా పనిచేసిన బొర్ర రమేష్ తన భార్య బొర్ర సంతోషం టిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో దింపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై విజయం సాధించి సర్పంచ్ గా కొనసాగారు. ఈ పర్యాయం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాయరావుపేట గ్రామపంచాయతీ బీసీ జనరల్ రిజర్వేషన్ రావడంతో బీఆర్ఎస్ నుండి బొర్ర రమేష్ పోటీకి సిద్ధపడగా ఆ పార్టీ కేటాయించకపోవడంతో అతను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. అధికార పార్టీ, విపక్ష పార్టీలను ఎదుర్కొని స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు.

# గ్రామాల అభివృద్ధికి కంకణబద్దులు కావాలి

**ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాత వార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లుగా వార్డు మెంబర్లు గా విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు గ్రామాల అభివృద్ధికి కంకణబద్దులు కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మిర్యాలగూడ మండలం రాయిని పాలెం గ్రామ సర్పంచిగా భారీ మెజార్టీతో గెలుపొందిన చిలకల మురళి యాదవ్, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాకునూరు



బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు రాగిరెడ్డి జగ్గారెడ్డి, నాయకులు చిలక వెంకన్న యాదవ్, వెంకటేష్ గౌడ్, చల్ల రాములు,పాత కోటి వెంకన్న, ఏర్పుల వెంకన్న గజ్జి ఆనంద్, కుమ్మరి కుంట్ల శ్రీను, చిన్నబోయిన గోపి, భాస్కర్ రెడ్డి, శీను, వెంకట్ రెడ్డి,రామిరెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ కొరకు మొబైల్ యాప్ ఎంఏఓ శివరాం

**మాడుగులపల్లి, డిసెంబర్ 17ప్రభాత వార్త**


రైతుల సౌకర్యార్థం ఇక పై, యూరియా కొరకు రైతులు రోడ్డు పైన, క్యూ లైన్ లలో చెప్పులు పెట్టి, గంటల తరబడి నిలబడాల్సిన అవసరం లేకుండా. నేరుగా రైతులు ఈ యాప్ లో దరఖాస్తు చేసుకుంటే, యూరియా లభ్యత, యూరియా స్టాక్ వివరాలు, డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వంటి వివరాలు ఇందులో ఉంటుందని, బుకింగ్ ఐ డి ఆధారంగా కొనుగోలు ఉం టుందని, నిజమైన సాగ ుదారులకు యూరియా సరఫరా అయ్యే విధంగా, పారాధర్శక పంప ిణి కొరకే, ఈ మొబైల్ బుకింగ్ యాప్ ను తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిందని డిసెంబర్ 20 నుంచి ఇది అమలులోకి రానుందని మండల వ్యవసాయ అధికారి శివరాం పత్రికా ప్రకటనలో తెలిపారు.



# జిల్లాలో గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతం

**.సూర్యాపేట, డిసెంబర్17, ప్రభాతవార్త:**

జిల్లా పరిధిలో గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలు అత్యంత ప్రశాంతం వాతావరణంలో జరిగాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ వెల్లడించారు. ఈనెల 11వ తేదీ నుండి ఈ రోజు వరకు మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలను విజ య వంతంగానిర్వహించడంలో సహకరించిన ప్రజలు, పోలీస్ అధికారులు, ఇతర శాఖ సిబ్బంది, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు గాను ఎస్పీ, అదనపు ఎస్పీలు, డిఎస్పీ లు పై స్థాయి పోలీసు అధికారుల నుండి హోంగార్డ్ స్థాయికి అధికారి వరకు మొత్తం 1500 పైగా పోలీసులు విధులు నిర్వహించారని, ఎన్నికల తేదీలు ఖరారైన నాటి నుండి జిల్లా పరిధిలో పటిష్టంగా ఎన్నికల నిబంధనలను అమలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా సరిహద్దుల వెంట ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది అని, ప్రజలు ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురి కాకుండా అత్యంత నిఘా ఉంచాం అన్నారు. గ్రామాల్లోను ముమ్మరంగా తనిఖీ నిర్వహించడం ద్వారా నేటి వరకు 1.20 లక్షల రూపాయలతో పాటు, 144 కేసుల్లో సుమారు 10 లక్షల 53 వేల రూపాయల విలువ గల 1740 లీటర్ల మద్యం పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందని. ఎన్నిక సంద ర్భంగా ౖలెసెన్స్ కలిగి వున్న 79 తుపాకులను తాత్కాలిక స్వాధీనం చేసుకో వడంతో పాటు, గతంలో ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులు రౌడీ షీటర్లు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి ముందస్తుగా 429 కేసుల్లో 1488 మందిని బైండోవర్ చేయడం జరిగినది అన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం కోసం పోలీసు సిబ్బంది చలి, పగలు, రాత్రి లెక్క చేయక కర్తవ్యదీక్షతో బాధ్యత పని చేశారు అన్నారు, సిబ్బంది ప్రతిఒక్కరూ కష్టపడి పని చేశారు అని అన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతంగా జరగడంలో ఎంతో కృషి చేశారు, ప్రతిఒక్కరి అభినందిస్తున్నాను అన్నారు.



# గరిడేపల్లి మండలంలో సర్పంచులుగా విజయం సాధించిన అభ్యర్థులు వీరే

**గరిడేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీలలో 8 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 25 గ్రామపంచాయతీలకు గురువారం ఎన్నికలు జరగగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. బి





ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన నలుగురు అభ్యర్థులు సర్పంచిగా ఎన్నికయ్యారు. మిత్రపక్షాలు బలపరిచిన ఇద్దరు అభ్యర్థులు విజయం సాధించారు. సర్వారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నిలిచిన వ్యక్తి సర్పంచిగా ఎన్నికయ్యారు. కల్మలచెరువు, గడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు రాత్రి 9 గంటలు దాటిన కూడా పూర్తి కాలేదు. లెక్కింపు కొనసాగుతూనే ఉంది. మండల కేంద్రమైన గరిడేపల్లి సర్పంచిగా మేకపోతుల వెంకటమ్మ, అప్పన్నపేట గ్రామ సర్పంచ్ గా నందిపాటి కవిత, పొనుగోడులో కటకం వేణు, ఎల్బీనగర్ లో బోద సైదిరెడ్డి, తాళ్ల మల్కాపురం లో కుర్రి మహేష్, వెలిదండ లో చెనగాని సాంబయ్య, కోనాయి గూడెం సకినాల సైదమ్మ, గానుగ బండ కడియాల పద్మ, కీతవారిగూడెం బొల్లేపల్లి రామనాథం, కాచవారిగూడెం నరసింహారావు, గారకుంట తండా అరుణ రమేష్, చిన్న గారకుంట తండా మాలోతు సుధాకర్, పరెడ్డిగూడెం కేతపల్లి నరసయ్య, కొండాయిగూడెం కోటిరెడ్డి, రామచంద్రపురం బొలిశెట్టి లక్ష్మమ్మ, కుతుబ్ షా పురం ఆకుల కృష్ణ, కల్మలచెరువు, రంగాపురం కట్ట కళ్యాణి, సర్వారం చింతకాయల వినోద, కట్ట వారి గూడెం కీత వెంకటేశ్వర్లు, శీతల తండా గుగులోతు బుజ్జి లకు పతి, కొత్తగూడెం నకరికంటి సుధా నాగరాజు, రేగులగడ్డ తండా బానోతు సరోజ నాగేశ్వరరావు లు సర్పంచులుగా విజయం సాధించారు




# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం



**మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మిర్యాలగూడ 220 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మతు పనుల్లో భాగంగా గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ డి ఈ శ్రీనివాసచారి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ మెయింటెనన్స్ పనుల్లో భాగంగా మిర్యాలగూడ టౌన్ వన్, టౌన్ టు, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి మండలాల 33 కె.వి / 11 కెవి సబ్స్టేషన్లకు కరెంటు సరఫరా నిలిపి వేస్తున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. సమావేశం లో ఏడిఈ కోడి రెక్క రవికుమార్, ఏఈలు రవీందర్ రెడ్డి,అమర్ సింగ్, బాలు, సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీ హెచ్ పీ ఎస్ నాయకుల ఆత్మీయ సన్మానం

**మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలో అడవిదేవులపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన రాజకీయ దురంధరుడు, సీనియర్ నాయకులు కురువృద్ధుడు కూరాకుల చిన్న రామయ్య ని బుధవారం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. గత 50 ఏండ్లుగా అడవిదేవులపల్లి ప్రజలకు రాజకీయంగా సుదీర్ఘ సేవలందిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న చిన రామయ్య గ్రామ అభివృద్ధి కై తన సేవలు మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కొట్ట ఆంజనేయులు, పాతరబోయిన వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు

**మాడుగులపల్లి, డిసెంబర్ 17ప్రభాత వార్త**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా,అంతా మాయిష్టం అన్న రీతిలో, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ,మట్టిని తరలిస్తూ అక్రమార్కులు ఆదాయాన్ని సొమ్ము చేసుకుంటున్న, ఘటన మండలంలోని మాచన పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో చోటు చేసుకుంది.పదుల సంఖ్యలో టిప్పర్ల తో, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమార్కుల ఆగడాలకు అడ్డు, అదుపు లేకుండా పోయిందని, మండలంలో ఎక్కడ చూసిన ఇదే టిప్పర్లతో మట్టి తరలింపు జరుగుతున్నాయని, ఇకనైనా అధికారులు,అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. పైగా,ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం గమనార్హం.



# నేరేడుచర్లలో ప్రశాంతంగా పోలింగ్

**మండల వ్యాప్తంగా 88.10 శాతం పోలింగ్**

**పోలింగ్ బూతులను సందర్శించిన కలెక్టర్ ఆర్ డి ఓ**

**దిర్శించర్ల, బక్కయ్య గూడెంలో స్వల్ప వాగ్వివాదం**

నేరేడుచర్ల డిసెంబర్ 17 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికలలో భాగంగా బుధవారం నేరేడుచర్ల మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది, మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను 3 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 16గ్రామపంచాయతీలకు, 168 వార్డులకు గాను 49 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 119 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు, 88.10 శాతం పోలింగ్ అయింది, 20550 ఓటర్లకు గాను 18104 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు, అత్యధికంగా మేడారంలో 93.05 శాతం అత్యల్పంగాకందుల వారి గూడెంలో81.04 పోలింగ్ శాతం నమోదయింది, బక్కయ్య గూడెంలో 89.41 శాతం, బోడల్దినలో 89.91, చిల్లేపల్లిలో 89.21, దాచారం 90.50, దిర్శించర్లలో 86.92, జానల్ దిన్న లో 86.61, కల్లూరులో 86.37, కందుల వారి గూడెంలో 81.04, లాల్ లక్ష్మీ ్మపురంలో 89.57, మేడారంలో 93.05, ముకుందాపురంలో 87.26, పెంచికల్ దిన్నలో 85.92, పులగం బండ తండాలో 87.54, రోళ్లవారిగూడెంలో 86.73, సోమారంలో 90.15, వైకుంఠాపురంలో 90.29, ఎల్లారంలో 92.57 శాతం పోలింగ్ నమోదయింది, మండలంలోని దిర్శించర్ల పోలింగ్ కేంద్రాన్నిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, చిల్లేపల్లిలో ఎకో ఫ్రెండ్లీ బూత్ పర్యావరణ పరిరక్షి ంచే విధంగా ఓటర్లను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నుఆర్ డి ఓ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి మోహన్ బాబు, తహసిల్దార్ సురగి సైదులు, రూట్ ఆఫీసర్ ఎల్ శ్రీనివాసులు, డిప్యూటీ ట్రైనికలెక్టర్ తెలగరామాయగూడెం, సోమవారం పోలింగ్ బూతులను పరిశీలించారు, 196 మంది పోలింగ్ ఆఫీసర్లు, 239 మంది పోలింగ్ సిబ్బంది, ఒక డిఎస్ పి, ఒక సీఐ, 7 గురు ఏఎస్ఐలు, 10మంది హెడ్ కానిస్టేబుళ్లు, 50 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 23 మంది హోంగార్డులు విధులు నిర్వహించారు, మండలంలోని దిర్శించర్ల పోలింగ్ బూత్ వద్ద ఇతర గ్రామాల నుండి నాయకులు తరలి వచ్చి ప్రచారం చేస్తున్నారని, బక్కయ్య గూడెం గ్రామంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన జంగిలి వెంకటేశ్వర్లు ఓటు వేయడానికి రాగా గ్రామానికి చెందిన వాడు కాదని ఓటు ఎలా వినియోగించుకుంటాడని ఇరువర్గాల మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది, తహసిల్దార్ సురగి సైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, ఎస్ ఐ రవీందర్, ఎంపీ ఓ నాగరాజు లు పోలింగ్ ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు

## మేళ్ళచెరువు మండలంలో 86,59శాతం పోలింగ్

మేళ్ళచెరువు డిసెంబర్17 ప్రభాతవార్త



మండలంలోని 16గ్రామపంచాయితీలలో 3 గ్రామపంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయి. 13గ్రామ పంచాయితీలలో బుధవారం పోలింగ్ 86.59!! ప్రశాంతంగా జరిగింది. 13జి.పి.లలో 29678 ఓటర్లు ఉండగా 25698 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మేళ్ళచెరువు, యర్రగట్టుతండ, పీపులమాధారం, వెల్లటూరు, హేమ్లాతండ, జగ్గుతండ, కప్పలకుంటతండ, దుబ్బతండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజాపురంతండ, రామాంజనేయతండ 13గ్రామపంచాయితీలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వెంకట్రామాపురం, కందిబండ. మంగళికుంటతండ 3గ్రామపంచాయితీలలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు అన్నీ ఏకగ్రీవం అయ్యాయి.

## బిజెపి అభ్యర్థిపై 421 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గెలుపు

మఠంపల్లి. డిసెంబర్ 17 ప్రభాతవార్త.



మండలంలోని గుండ్లపల్లి లో బిజెపి అభ్యర్థిపై కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి 421 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మండలంలో బిజెపి ఎక్కడ పోటీ చేయలేదు మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి సొంత గ్రామమైన గుండ్లపల్లిలో పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 152 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి 140 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన గుండా వెంకటరమణ బ్రహ్మారెడ్డికి 573 ఓట్లు వచ్చాయి. సైదిరెడ్డి బిఆర్ఎస్ లోఉన్న సమయంలో వన్ సైడ్ గా ఉన్న గ్రామం తారు మారయింది. బ్రహ్మారెడ్డి గ్రామంలో గత రెండు దశాబ్దాలుగా ఉన్న తన పట్టను కాపాడుకన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. డిసెంబర్ 17 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మఠంపల్లి లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

మఠంపల్లి. డిసెంబర్ 17 ప్రభాతవార్త.



మఠంపల్లి మండల వ్యాప్తంగా బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి పోలీస్ యంత్రాంగం రెవెన్యూ ఎన్నికల అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణ సజీవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలోని మఠంపల్లి వరదాపురం గ్రామాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ పరిశీలించారు ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు బిజెపి రాష్ట్ర నాయకుడు శానంపూడి సైదిరెడ్డి తన సొంత గ్రామం గుండ్లపల్లి లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు మండల వ్యాప్తంగా యువకులు కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు బారులు తీరారు. మండల వ్యాప్తంగా 89.97 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. మఠంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యేష మల్ల వీరలక్ష్మి ్మ 569 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగింది.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ డే వేడుకలు

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణంలో ని పెన్షనర్ల భవన్ లో బుధ వారం పెన్షనర్ డే సందర్భం గా పెన్షనర్స్ పితామహు డు డి ఎస్ నకార విగ్రహా నికి పలువురు పెన్షనర్ల సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రిటైర్ అయిన ప్రతి ప్రభు త్వ ఉద్యోగికి విధిగా పెన్షన్ ఇవ్వాలని 1982లో సుప్రీం కోర్టు తీర్పు ప్రకటించడంతో ఆనాటి నుంచి డిసెంబర్ 17 ను పెన్షనర్ల దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు ఎం బి దేవదానం, నారపురాజు వెంకటేశ్వరరావు, కొప్పుల వీరారెడ్డి, పారుపల్లి చంద్ర శేఖర్, కోటయ్య చంద్ర య్య, లక్ష ్మయ్య, ఎమ్ ఎస్ ఎన్ రాజు, తాటి ప్రభాకర్ రెడ్డి, విద్యాసాగర్, అంజ య్య, పారేపల్లి గురవయ్య, వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీవేంకటేశ్వరునికి వస్త్రాలంకరణ సేవలు

మేళ్ళచెరువు డిసెంబర్ 17ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ 2వ రోజు కార్యక్రమాలలో భాగంగా వస్త్రాలంకరణసేవలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరనభజనలు, గుడిసేవలు, తిరుప్పావై 2వ పాషురగానం, పఠనం, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టం ాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుం జయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్లను పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ

మేళ్ళచెరువు డిసెంబర్ 17ప్రభాతవార్త

మ్తండల కేంద్రమైన మేళ్ళచెరువులో బుధవారం గ్రామపంచాయితీల ఎన్నికల పోలింగ్ సరళి కార్యక్రమాలను జిల్లా యస్.పి. కొత్తపల్లి నర్సింహా పరిశీలించారు. ఈ సందర్భముగా యస్.పి. మాట్లాడుతూ ఓట్లలెక్కింపు కార్యక్రమము సమర్ధవంతంగా, పకట్బందీగా, సక్రమంగా నిర్వహించాలని అన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద పోలీస్ శాఖ శాంతిభద్రతలను బాధ్యతాయుతంగా శ్రద్ధగా నిర్వహించాలని అన్నారు. లెక్కింపు కార్యక్రమము ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



## మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ సాయం

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త :



రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన పోతరాజు గౌరయ్య,గ్యార చంద్రయ్య, మోరిగాడి లావణ్య ల కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శాగ నవీన్ యూత్,అధ్యక్షులు నంగునూరు మనీ ఆధ్వర్యంలో పరామర్శించారు.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్య క్రమంలో చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాకర్, పాల సొసైటీ చైర్మన్ గుంటి శ్రీరాములు ,గ్రామాశాఖ అధ్యక్షులు శాగ నవీన్. కాంగ్రెస్ యూత్ శాఖ అధ్యక్షుడు నంగునూరి మనీ గౌడ్, కొండపాక మధు. బొడ్డు సురేష్, పెంట శ్రీహరి, 4వ, వార్డు మెంబర్ సొల్లేటి కవిత స్వామి, బైకని సత్తయ్య, గుంటి బిక్షపతి, చిట్కూరు గౌరయ్య, కోట మల్లేష్, గుజ్జుక ఉపేందర్, మీసా కృష్ణ, కొండమడుగు జాంగిర్,బొంత ప్రవీణ్ , బడే శివ, ఎండీ. సైదులు , సార్ల రాములు, కొంగర స్వామి, చాడబంగారి, ఎర్ర శ్రీకాంత్, సి.హెచ్.భరత్. గణపురం సాగర్. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేణికుంట సర్పంచ్‌కు బి ఆర్ ఎస్ నాయకుల సత్కారం

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త :



రాజపేట మండలం రేణిగుంట గ్రామ సర్పంచిగా ఎన్నికైన కర్రె వెంకటేశం ను బుధవారం గ్రామస్తులతో పాటు టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ గా ఎన్నికైన కర్రే వెంకటేష్ దంపతులను రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ బుధవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఠాకూర్ హిమ్మత్ సింగ్ , సిలివేరు ఆంజనేయులు పాల్గొన్నారు.

## నేడు రాజాపేటలో ఉచిత వైద్య శిబిరం

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త :



రాజాపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మొలుగు హస్మా హోమియోపతి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎక్కల దేవి ఉమేష్ కోరారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలో హస్మా హోమియోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు ఇంటింటి సర్వే నిర్వహించి మెడికల్ క్యాంపు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సర్వ రోగాలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల

రాజాపేట నవంబర్ 17 ప్రభాతవార్త:



రాజాపేట మండలం బసంతాపురం గ్రామ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మెండు రత్నమాల ఆధ్వర్యంలో బుధవారం ఉప సర్పంచ్ గుల్లపల్లి రాజు, వార్డు సభ్యులు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ రాములమ్మ, వడ్లకొండ మాధవి, గంధమల్ల కవిత, ములకలపల్లి రమేష్ లు ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు అందరినీ అభినందించి పేరుపేరునా పలకరించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బసంతాపురం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించినందుకు అందరికీ అభినందనలు తెలుపుతూ బసంతా పురం అభివృద్ధి కోసం అన్ని విధాల సహాయం చేయనున్నట్లు బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. బసంతాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం కు పూర్తిగా బాధ్యుడైన మెండు భాస్కర్ రెడ్డిని ఈసందర్భంగా ప్రత్యేక అభినందించిన బీర్ల ఐలయ్య మిఠాయి తినిపించారు.

## యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి భక్తులకు పెట్రోలింగ్ వాహనం, అంబులెన్సు సౌకర్యం ఏర్పాట్లు.

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 17,ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ



స్వామి దేవస్థాన ఈఓ వెంకట్రావ్ ఆదేశాల మేరకు భక్తుల భద్రత నిమిత్తం దేవస్థానంలో పెట్రోలింగ్ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పెట్రోలింగ్ వాహనం ఎస్పీఎఫ్ సిబ్బందిచే 24 గంటలూ భక్తుల భద్రతార్థం కొండపై, కొండకింద, గోశాల, పాత గుట్ట తదితర ప్రాంతాలలో గస్తీ తిరుగుతూ భక్తులకు తగిన రక్షణ కల్పించుటకు అందుభాట్టులో ఉంటుంది అని వారు తెలిపారు. భక్తుల సౌఖర్యార్థం మెడికోవర్ హాస్పిటల్ వారి సౌజన్యం తో కొండపైన 24/7 అంబులెన్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సౌకర్యం భక్తులకు అన్ని వెళ్లాలా ఉపయోగ పడుతుంది అని ఇట్టి వాహనని



అందుబాట్టులో కి తీసుకోవచ్చినందుకు భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ వాహనాలా పూజ లో అనువంశిక ధర్మకర్త, దేవస్థాన అది. కారులు, ప్రధాన అర్చకులు, మెడికోవర్ హాస్పిటల్ సిబ్బంది, ప్రధానార్చకులు, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నాం




## మహాత్మా గాంధీ పేరు తొలగిస్తే ఉరుకునే ప్రసక్తే లేదు

– నీలం పద్మ వెంకటస్వామి



**ఆలేరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొల గించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని ఆలేరు మాజీ జెడ్పిటిసి, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి తీవ్రంగా విమర్శించారు.బుధవారం ఆలేరు పట్టణం లో విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మహాత్మా గాంధీ గారు దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడని, అలాంటి వ్యక్తి పేరును ప్రజల సంక్షేమ చట్టం నుంచి తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ పాలకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఎంజిఎన్ ఆర్ఈజిఎ చట్టం దేశవ్యాప్తంగా ప్రజల ఉద్యమాల ఫలితంగా రూపు దిద్దుకున్న చారిత్రాత్మక చట్టమని పద్మ పేర్కొన్నారు. ప్రతి చేతికి పని, పనికి పూర్తి వేతనం అనే హామీని ఈ చట్టం అందించిందని, గ్రామీణ భారతంలో పని కోరుకునే ప్రతి ఒక్కరికీ చట్టబద్ధమైన హక్కును కల్పించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడాదికి 100 రోజుల ఉపాధి హామీ ఇవ్వడమే కాకుండా, వికేంద్రీకృత పాలనను బలోపేతం చేసి, మహిళలు మరియు భూమిలేని పేదలను శక్తివంతం చేసిందన్నారు. హాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీన పరచేందుకు కేంద్ర ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెట్టడం అత్యంత ఆందోళనకరమైన, ఉద్దేశపూర్వక అడుగుగా ఆమె అభివర్ణించారు. దేశంలో అత్యంత గుర్తింపు పొందిన హక్కుల ఆధారిత సంక్షేమ చట్టం నుంచి జాతిపిత పేరును తొలగించడం రాజకీయ ప్రయోగమని దుయ్యబట్టారు. కేంద్రం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు ప్రజా వ్యతిరేకమని పేర్కొన్న నీలం పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు..

## జనరల్ స్థానాలలో సత్తా చాటిన బీసీలు, ఎస్సీలు

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

రాజాపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో రెడ్డి సామాజిక అభ్యర్థులపై గెలుపొంది బీసీలు ఎస్సీలు సత్తా చాటారు. 23 గ్రామ పంచాయతీల గాను 10 జనరల్ స్థానాలకు కేటాయించారు. మల్లె గూడెం, కొండ్రెడ్డి చెరువు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా గ్రామపంచాయతీలో ఎన్నికల నిర్వహించారు. నర్సాపురం, రఘునాథపురం గ్రామపంచాయతీలు జనరల్ స్థానానికి కేటాయించినప్పటికీ రెడ్డి సామాజిక వర్గం ఎన్నికల బరిలో నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ బీసీల ప్రాబల్యం ఉన్నందున రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులు ఉపసంహరించుకోగా బీసీ అభ్యర్థులు సర్పంచిగా నెగ్గారు. అదేవిధంగా బూరుగుపల్లి, కాల్వపల్లి జనరల్ స్థానాల్లో రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులను చిత్తు చేసి ఎస్సీ అభ్యర్థులు విజయ డంకా మోగించారు. జనరల్ స్థానలైన లక్ష్మక్క పల్లి, కొత్తజాల, నమిల, సోమారం గ్రామాల్లో సైతం రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులపై బీసీలు గెలిచి సత్తా చాటారు.

## సింగారం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానం.

**రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** రాజాపేట మండలం సింగారం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని శాల్వలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు సర్పంచ్ కొండ ప్రమీల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలి సూర్య క్షేత్రనికి విశేష దర్శనాలు

**జాజిరెడ్డిగూడెండిసెంబర్ 17 (ప్రభాత వార్త)**

కొండలు, గుట్టల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో వెలసిన తెలంగాణలోని తొలి అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రాన్ని ఈ రోజు శ్రీ మహాకాళీ సహిత మహాకాళేశ్వర స్వామి దేవస్థానం, నాచారం-హైదరాబాద్ చైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి మరియు ధర్మకర్తలు దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను తెలుసుకొని విచ్చేసిన వారు స్వామివారి దర్శనం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కాకులారపు రజిత జనార్ధన్ స్వామి, గణపురం నరేష్, కశబోయిన సత్యనారాయణ పాల్గొనగా, అర్చకులు భీం పాండే, అంకిత్ పాండే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అఖండ జ్యోతి స్వరూపంలో



వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి దర్శనం భక్తులకు శాంతి, శుభఫలితాలు ప్రసాదిస్తోందని భక్తులు తెలిపారు.

## అర్వపల్లి పంచాయతీ "హస్త"గతం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 17 (ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలాంటి వర్గపోరు లేకుండా సాఫీగా విజయం సాధించారు. అభ్యర్థి ఎంపిక,ఎన్నిక నుండి ప్రచారం వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ఎన్నిక జరిగింది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిల్లంచర్ల విద్యాసాగర్ సర్పంచ్‌గా 250 పై చిలుకు మెజారిటీతో గెలుపొందారు. మొత్తం 10 వార్డులలో 8 వార్డులు కాంగ్రెస్ గెలిచినప్పటికి, కాంగ్రెస్ మద్దతుతో ఒక బీజేపీ వార్డ్ కూడా గెలుచుకొని అభ్యర్థి తన ఆధిపత్యాన్ని చూపించారు.అదేవిధంగా ఉపసర్పంచ్‌గా, గత 2019 ఎన్నికల్లో సర్పంచ్ మరియు ఎంపీటీసీ పోటీ చేసి ఓడిపోయిన మామిడి శ్రీనుముదిరాజ్ ఎన్నుకొని సామాజిక న్యాయం చేశారు. ఓ సి కేటగిరీకి చెందిన విద్యాసాగర్ గత 25 సంవత్సరాలుగా కుల, మాతాలు, పార్టీ జెండాలు సంబంధం లేకుండా ఊరి ప్రజల నోట్లో నాలుకగా ఉండి సేవ చేశారు.విద్యాసాగర్ తన నియామకాలలో, గ్రామ ప్రధాన పోరుడిగా ప్రజల



కష్టాలలో పాలు పంచుకుంటానని తెలిపారు. ప్రాథమిక అవసరాలు, ఆరోగ్యం, విద్య, పరిశుభ్రత, ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా వార్డ్ సభ్యులతో సీనియర్, జూనియర్ నాయకులతో సమన్వయం చేసుకొని ప్రజా పాలనను కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

## మరణించిన వ్యక్తి కుటుంబాలకు నీటి సరఫరా చేయాలి

**తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని తిరుమలగిరి, అనంతారం మాలిపురం నందపురం ఈదుల పరితండ నిలిబండ తండా లలో వ్యక్తులు మరణించినట్లయితే వారి కుటుంబాలకు దాన సంస్కారాలు అనంతరం వ్యవసాయ బావులు నీటి సౌకర్యం లేని వారికి మున్సిపాలిటీ వారి చేత వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా ప్రెస్ ఇన్చార్జి దీన దయాల్ అన్నారు. బుధవారం నాడు విలేకరులతో ఆయన మాట్లాడుతూ. తిరుమలగిరి గ్రామపంచాయతీగా ఉన్న కాలము నుండి ఈ ప్రాంతంలో వ్యక్తులు మరణించిన దాన సంస్కారాల అనంతరం వారి కుటుంబాలు స్థానం చేయడానికి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసేవారని ఈ మున్సిపల్ కమిషనర్ వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు మున్సిపాలిటీ పరిధిలోని ఎవరైనా వ్యక్తులు మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులు దాన సంస్కారాల అనంతరం వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయడం లేదని జిల్లా కలెక్టర్ మరియు. మున్సిపల్ సంబంధించిన అధికారులకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చామని తెలిపారు త్వరలోనే సంబంధిత శాఖ మంత్రిని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కలుస్తామని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీలో ఎవరైనా వ్యక్తులు మరణించినట్లయితే దాన సంస్కారాల అనంతరం వారి కుటుంబ సభ్యులు స్థానం చేయడానికి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని వాడుకోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**మోతె, డిసెంబర్17 (ప్రభాత వార్త.**



..ఇటీవలే చందుపట్ల వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో మోతె మండల కేంద్రానికి చెందిన గురజాల యల్లయ్య కూతురు నందిని భర్త పల్లెల నవీన్ మృతిచెందారు. దీంతో బుధవారం మోతె గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పగడాల గిరిధర్ రెడ్డి సహకారంతో సర్పంచ్ దోసపాటి అనురాధ, ఉపసర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం రాంరెడ్డి, దోసపాటి నరేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధి మ్యూజికల్ క్రిస్మస్ ర్యాలీ

**తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త.**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు మున్సిపల్ కేంద్రంలో కవనేంట్ చర్చి ఆధ్వర్యంలో వీధి మ్యూజికల్ క్రిస్మస్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ శాంసన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని తమ చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలతో పాటు వీధి మ్యూజికల్ ప్రదర్శన నిర్వహిస్తున్నామని చెప్పారు ప్రభువు ప్రజలందరినీ ఎల్లవేళలా సుఖసంతోషాలతో కాపాడాలని కోరారు ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో పాడిపంటలతో రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు దుర్గం ప్రసాద్, గాస్ గాసెల్లరు వ్యవస్థాపకులు పిఎస్ జ్ఞాన సుందర్ , సింగవరపు విలియం అపరంజిపాల్ డేనియల్ ప్రకాష్ ఎం కె ప్రేమ్ కుమార్ రవీందర్ క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ లో దొంగతనం

**తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో గోపాల్ దాస్ రమేష్ ఇంట్లో మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది రమేష్ కుటుంబ సభ్యులు మంగళవారం ఊరికి వెళ్లి తాళం వేసి ఉండడంతో గమనించిన దొంగలు దొంగతనాలు పాల్పడ్డారు 230000 నగదు అరతుల బంగారం దొంగిలించినట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకన్న తెలిపారు. గోపాల్ దాస్ రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు ఆయన వెంట పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూర్యాపేట వార్త



## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అల్పాహారం

**తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త**



..పెన్షనర్స్ పితామహుడు డిఎస్ నకారా చేసిన కృషి వల్ల పెన్షనర్లు హాయిగా జీవిస్తున్నారని, పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని అది ప్రభుత్వం పెట్టే బిక్ష కాదని చారిత్రాత్మకమైన తీర్పు వెలువడిన రోజని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సంకేపల్లి విటల్ రెడ్డి, బన్వరి నర్సయ్య తెలిపారు. ఈ మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల వ్యతిరేక విధానాలు తీసుకుంటున్నాయని, వాటిని విడనాడి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వారు తెలిపారు. తిరుమలగిరి చౌరస్తాలో బుధవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఆ సంఘ ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రయాణికులకు అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మందడి పద్మా రెడ్డి సారంగుల నర్సయ్య, మండల శాఖ అసోసియేట్ అధ్యక్షులు చెట్టిపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులు సంకేపల్లి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి కునుసోతు రాములు, ప్రచార కార్యదర్శి కేసిడి రామిరెడ్డి, పందిరి సత్యనారాయణ, పి వై దేవకుమార్, సంకేపల్లి సులోచన తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్మెడికల్ అసోసియేషన్ తరపున సర్పంచ్‌కు సన్మానం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 17 (ప్రభాత వార్త)**



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం అర్వపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చిల్లంచర్ల విద్యాసాగర్ మరియు ఉప సర్పంచ్ మామిడి శ్రీనుముదిరాజ్‌ను అర్వపల్లి డాక్టర్స్ అండ్ మెడికల్ అసోసియేషన్ తరపున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు చినపాక యాదగిరి, జిల్లా కిరణ్ కుమార్, భైరబోయిన సందీప్, వేణుగోపాల్, కోమారి సురేష్, నోముల ఖుషి, మహేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టిన అధికారులు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 17 (ప్రభాత వార్త)**



జాజిరెడ్డిగూడెం మండలం జాజిరెడ్డిగూడెం గ్రామంలోని గంగాదేవమ్మ ఆలయ ప్రాంగణం సమీపంలో అక్రమంగా జ ఇసుక రవాణాను అడ్డుకునే చర్యల్లో భాగంగా తహసీల్దార్ కార్యాలయ బృందం కీలక చర్యలు చేపట్టింది. ట్రాక్టర్లు వెళ్లకుండా నిరోధించేందుకు రహదారిపై లోతైన గోతిని తవ్వి అక్రమ ఇసుక తరలింపును పూర్తిగా నిలువరించినట్లు అధికారులు తెలిపారు. ప్రజల ఫిర్యాదుల మేరకు ఈ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, గిర్దావార్ జలంధర్ రావు, సంబంధిత సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కలెక్టర్ హనుమంతరావు**

**చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**





పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.హనుమంతరావు పిలుపునిచ్చారు. చివరి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మండలం అరెగూడెంలో బుధవారం ఆయన పర్యటించారు. మహిళలు అందంగా



ముస్తాబు చేసిన పర్యావరణ పరక్షిత పోలింగ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పోలింగ్ కేంద్రంలో నూతనంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతీ, యువకులను ఈ సందర్భంగా అభినందించారు. మహిళా ఓటర్లను ఈ సందర్భంగా ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ వీరాబాయిలతో కలిసి సత్కరించారు. ఓటేసిన తర్వాత సెల్ఫీ దిగి నేను ఓటేశాను.. మీరు అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ ప్రశాంతగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. అదే విధంగా మండంలోని పలు పోలింగ్ కేంద్రాలను రాచకొండ సిపి సుదీర్‌బాబు సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, ఆర్ఐ కొప్పుల సుదాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

**చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలో తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మండల వ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ సజావుగా జరిగింది. మండల వ్యాప్తంగా 92.8 శాతం ఓటింగ్ నమోదు నమోదైంది. మండల వ్యాప్తంగా 38501 మంది ఓటర్లు ఉండగా 35717 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని ఎల్లగిరి గ్రామ సర్పంచుగా రిక్కల మహేందర్‌రెడ్డితో పాటు 3, 5వ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎల్లబావి గ్రామ సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన గంజి వనజ కృష్ణతో పాటు 2వ వార్డు సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. దామెర గ్రామ సర్పంచుగా కాంగ్రెస్‌కు చెందిన సాతిరి శ్రీధర్‌రావులతో పాటు 1,3,8వ వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖైతాపురంలో 1వ, 4వ వార్డులు, యనగంటితండాలో 2, 3, 8వ వార్డులు, కాట్రేవులో 2వ వార్డు, కుంట్లగూడెంలో 7వ వార్డు, మసీదూగూడెంలో 7,8వ వార్డులు, చింతలగూడెంలో 2,3,4,5,6వ వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అల్లాపురం గ్రామంలో బిజెపి బలపర్చిన బిఆర్‌ఎస్ పార్టీ సర్పంచు అభ్యర్థి టేకుల మంజుల దిలీప్‌రెడ్డి ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో ఒక్క ఓటు తేడాతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై విజయం సాధించారు. అదే విధంగా కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దండుమల్కాపురంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ ఘన విజయం సాధించారు.

# ప్రశాంతంగా ముగిసిన సర్పంచు ఎన్నికలు

**సంస్థాన్‌నారాయచణపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మండల వ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ సజావుగా జరిగింది. మండల వ్యాప్తంగా 38189 మంది ఓటర్లు ఉండగా 35302 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వెరసి మండల వ్యాప్తంగా 92.44 శాతం ఓటింగ్ నమోదు నమోదైంది.

**సంస్థాన్‌నారాయణపురం మండల సర్పంచు విజేతలే వీరే..**

చిమిర్యాల-ఉప్పల రమేష్ (బిజెపి), గుడిమల్కాపురం - మన్నె శ్రీనివాస్‌రెడ్డి (కాంగ్రెస్), కోతులాపురం - కురుమిద్దె వినోద (సిపిఐ), కంకణాలగూడెం - పాలెం వీరేశం (బిఆర్‌ఎస్), మహ్మదాబాద్ ముత్యాల అంజయ్య(సిపిఐ), లచ్చమ్మగూడెం - తోటకూరి శంకర్ (కాంగ్రెస్), చిల్లాపురం - చుక్క రామనర్సయ్య (బిఆర్‌ఎస్), కొర్రతండా - కొర్ర బుజ్జి (కాంగ్రెస్), డాకుతండా - శ్రీను నాయక్ (కాంగ్రెస్), గంగమూలతండ - కరంటోతు లచ్చు( కాంగ్రెస్ ఏకగ్రీవం), బోటిమీది తండా - రూపీ (కాంగ్రెస్), పల్లగట్టు తండా - కేలోతు విజేందర్ (కాంగ్రెస్), వాచ్యతండా - వాంకుడోతు శోభ (కాంగ్రెస్), కడపగండితండా - కరంటోతు రాము (కాంగ్రెస్ ఏకగ్రీవం), సంస్థాన్‌నారాయణపురం - ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి(కాంగ్రెస్, వెంకంబావితండా - పానుగోతు వసంత (కాంగ్రెస్), కడీలబావితండా - కాట్రోతు లక్ష్మి (స్వతంత్రం), రాచకొండ - కాట్రోతు అనిత (కాంగ్రెస్ ఏకగ్రీవం), తుంబావితండా - జర్పుల జగన్(కాంగ్రెస్), కొత్తగూడెం - కోడూరి బీరయ్య (బిఆర్‌ఎస్), పుట్టపాక - గజం అనిత సత్యనారాయణ( కాంగ్రెస్), సర్వేల్ - చిలుకరాజు చందన (కాంగ్రెస్), అల్లందేవిచెర్వు - సుర్వి సౌజన్యరాజు (బిజెపి), మల్లారెడ్డిగూడెం - అన్నం మల్లేశం (స్వతంత్రం), గుజ్జ - ఎర్ర కవిత (కాంగ్రెస్), లింగవారిగూడెం - కత్తుల జ్యోతి (బిఆర్‌ఎస్), వావిళ్లపల్లి - ఐతరాజు సరళ ( కాంగ్రెస్), మర్రిబావితండా - వాంకుడోతు కిషన్ (కాంగ్రెస్), రాధానగర్ తండా - కరంటోతు లక్ష్మి (కాంగ్రెస్), పొర్లగడ్డతండా - ఆంగోతు రాజు (బిఆర్‌ఎస్)లు గెలుపొందారు. జనగాం గ్రామంలో రాత్రి పొద్దు పోయేంత వరకు సర్పంచు ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నారు. ఫలితం తెలియరాలేదు.

# కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ డే

**కాజిపేట్ డిసెంబర్17(ప్రభాతవార్త)**

పెన్షనర్ డే సందర్భంగా కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,దేశ అభివృద్ధికి తమ జీవితాన్ని అంకితం చేసిన పెన్షనర్ల సేవలు అమూల్యమని,పేర్కొన్నారు.ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగుల కృషి వల్లే నేడు వ్యవస్థలు బలంగా నిలబడ్డాయని అన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా సమాజానికిమార్గనిర్దేశకులుగా ఉండే పెన్షనర్ల అనుభవం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ పెన్షనర్లను ఎమ్మెల్యే సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన ఆయన, తమ సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయ శ్రీరజాలి ,డివిజన్ అధ్యక్షులు అజ్గర్ నాయకులు గుంటి కుమార్,సిరిల్ లారెన్స్,ఇప్ప శ్రీకాంత్,మధు,సమ్మయ్య,పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



# చౌటుప్పల్ మండల సర్పంచు విజేతలే వీరే..

**చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

అల్లాపురం - టేకుల మంజుల దిలీప్‌రెడ్డి (బిజెపి), అంకిరెడ్డిగూడెం - సుర్వి మల్లేశంగౌడ్(బిఆర్‌ఎస్), ఆరెగూడెం - ఎన్నెపల్లి ధనలక్ష్మి వెంకట్‌రెడ్డి (స్వతంత్రం), చింతలగూడెం - ముస్కు అంజిరెడ్డి (కాంగ్రెస్), చిన్నకొండూరు -తిగుళ్ల చంద్రయ్య (కాంగ్రెస్), ధర్మోజిగూడెం- జువ్వి నర్సింహా (కాంగ్రెస్), డి.నాగారం - సురుగు గౌరీ శ్రీనివాస్ (కాంగ్రెస్), గుండ్లబావి-నందగిరి వెంకటేశం (బిజెపి), ఖైతాపురంలో-వెల్మ రామలింగేశ్వర్‌రెడ్డి (కాంగ్రెస్), కాట్రేవులో బోయ మహేంద్రమణి (బిజెపి), కుంట్లగూడెంలో అన్యావులపు నరేష్ (బిఆర్‌ఎస్), కొయ్యలగూడెం - కైరంకొండ స్వప్న అశోక్( బిజెపి), దండుమల్కాపురం - గిర్కాటి నిరంజన్‌గౌడ్(బిఆర్‌ఎస్), మందోళ్లగూడెంలో తంగెళ్ల వెంకటేశం (బిజెపి), మసీదుగూడెం - మర్రి వంశీధర్‌రెడ్డి (కాంగ్రెస్), నేలపట్ల - గంగాపురం వసంత నాగేష్ గౌడ్ ( కాంగ్రెస్), పంతంగి - కాకి శ్రీలత సుందరయ్య (బిఆర్‌ఎస్), పెద్దకొండూరు - గుండెబోయిన శిరీష ఇస్తారి (బిఆర్‌ఎస్), పీపల్‌పహాడ్ - పులనగారి నాగేశ్వరీ (కాంగ్రెస్), ఎస్.లింగోటం - భీమిడి ప్రదీప్ (కాంగ్రెస్), తూఫ్రాన్‌పేట - బక్కతట్ల రాధిక (బిఆర్‌ఎస్), యనగంటితండా - కరంటోతు రాజు నాయక్ (బిఆర్‌ఎస్)లు గెలుపొందారు. జైకేసారం గ్రామంలో రాత్రి పొద్దు పోయేంత వరకు సర్పంచు ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నారు. ఫలితం తెలియరాలేదు.

# పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

**ప్రభుత్వాలు ఇచ్చే దయా ధర్మం కాదు అసోసియేషన్**

**జిల్లా అధ్యక్షులు ఈ. నరసింహారెడ్డి**

**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

బుధవారం 17 డిసెంబర్ జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ హనుమకొండ జిల్లా శాఖ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు పెన్షన్ సాధించిన మహానుభావుడు ధర్మ స్వరూప్ నకారా యొక్క ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఈ. నరసింహారెడ్డి మాట్లాడుతూపెన్షనర్లకు అతి పెద్ద పండుగ డిసెంబర్ 17 నేషనల్ పెన్షనర్స్ డే అని, పెన్షనర్స్ చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిన గౌరవ సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం పెన్షన్ అంటే బిక్ష కాదు పెన్షన్ అంటే ఉద్యోగి హక్కు ప్రభుత్వాలు ఇచ్చే దయా ధర్మం కాదు." అని జస్టిస్ వై. వి. చంద్రచూడ్, సుప్రీమ్ కోర్ట్ చీఫ్ జస్టిస్ ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం 17 డిసెంబర్ 1982లో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అని అన్నారు.ఉద్యోగులకు పెన్షన్ సాధించిన 17 డిసెంబర్ ను జాతీయ పెన్షనర్ల దినోత్సవంగా 1983 నుండి జరుపుకుంటున్నాము. భారతదేశంలో పెన్షన్ కోసం పోరాడి సాధించి పెట్టిన స్వర్గీయ నకారా కి, అద్భుతమైన తీర్పునిచ్చి పెన్షనర్స్ అందరి మదిలిలో చిరస్థాయిగా నిలిచిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వై. వి.చంద్రచూడ్ కి సమావేశంలో పాల్గొన్నవారు అందరూ జోహార్లు అర్పించారు.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లందరు సకాలంలో పెన్షన్ పొందుతూ ప్రశాంత జీవనం గడపడం వెనుక స్వర్గీయ ధరమ్ స్వరూప్ నకార (డి.యస్. నకార)చేసిన కృషి, సాగించిన పోరాటం చిరస్మరణీయం. మన దేశంలో పెన్షన్ పొందుతున్న పెన్షనర్స్ కు ఆయన చిరస్మరణీయుడు అని అన్నారు. ఆనాడు సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై.వి.చంద్రచూఢ్ మరియు ఓ.చిన్నపురెడ్డి , హరూల్ ఇస్లాం ,వి.డి. తుల్జాపూర్కర్ , డి.ఏ. దేశాయి ఈ ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 వాటి పూర్వాపరాలను పరిశీలించి 1982 డిశంబర్ 17 న చారిత్రాత్మక మైన తీర్పును వెలువరించినది అని ఈ నరసింహారెడ్డి అన్నారు.కొత్త ఆశలు చిగురించాయి. భవిష్యత్ పై విశ్వాసం ఏర్పడి, నకార పెన్షనర్లకు ఆశాజ్యోతి గా చరిత్రలో నిలచిపోయారు అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సమ్మారెడ్డి, అసోసియేట్స్ అధ్యక్షుడు ఎల్. ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏం. సింగారెడ్డి, చీఫ్ అడ్వైజర్ రత్నాకర్, జ్యోతి, రమణి, ఆగయ్య, కందుకూరి దేవదాసు, తిరుపతి రెడ్డి, రాధ, ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎల్. ప్రభాకర్ రెడ్డి, వి.రాజిరెడ్డి కె. రమేష్, రాజ కొమురమ్మ, సుధాకర్ రెడ్డి, కిష్టయ్య, కుమారస్వామి, చందర్రావు, కృష్ణమూర్తి, శ్యామ్ రావు తదితరులు 150 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం

■ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే

■అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు

■ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలిగేడు మండలంలోని తన స్వగ్రామం అయిన శివపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును . ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు విడతలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని, నేడు బుధవారం రోజున జరుగుతున్న 3వ విడత ఎన్నికలలో 91 గ్రామపంచాయతీలకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా, 85 గ్రామాలకు అలాగే 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఒకటవ రెండవ విడత ఎన్నికలు పూర్తయి అని ప్రస్తుతం మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దూసుకు పోతుందని



రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామాలలో అభివృద్ధి జరిగేందుకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రజలంతా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ సందర్శించిన మల్టీజోన్ ఐజి

### -పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం),

రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను మల్టీజోన్1 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి బుధవారం సందర్శించారు. పోలీస్ కమిషనరేట్ చేరుకున్న ఐజిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆర్ముడ్ సాయిధ దళ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి, సిపి కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, సున్నిత/సాధారణ పోలింగ్ ప్రక్రియ, ఫలితాల వివరాలు, కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, నేర నియంత్రణ కోసం చేపట్టుతున్న ముందస్తు చర్యలపై తదితర అంశాలపై సిపితో చర్చించడం జరిగింది. శాంతి భద్రత పరి రక్షణలో ఎటువంటి రాజీప డదదని, నేరాల నివారణకు ఇంటె లిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, అదే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో సమన్వయం, గ్రామాలను సం దర్శించి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ, నిఘా బలోపేతం చేయాలని ఐజి సూచించారు. తర్వాత కమిషనరేట్ పరిధిలో నిర్మాణం దశలో ఉన్న పోలీస్ కమీషనర్ నివాస గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై వివరాలు తెలుసుకొన్నారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.



# సర్పంచిని సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని మోట్ల పల్లి సర్పంచిగా ఎన్నికైన తుల మనోహర్ రావు ను ఐటీ మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులో ని మంత్రి నివాసంలో కలిశారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మనోహర్ రావును శాలు వాతో సన్మానించి మిఠాయి తినిపించారు సర్పంచ్ మ నోహర్రావు కూడా మంత్రి శ్రీధర్ బాబుకు బొకే అందించి శాలువతో సత్కరించారు గ్రామ అభివృద్ధికి నా వంతు సహ కారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు

# ఏరియా వర్క్ షాప్‌లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో భద్రత తనిఖీ బృందం కన్వీనర్ సిడబ్ల్యూసి జిఎం ఈఅండ్ఎం ఎన్.దామోదర్ రావు, కమిటీ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ దామో దర్ రావు మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏమాత్రం అశ్రద్ధ వహిం చరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ అధికారులు సూచించిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్‌ను తప్పనిసరిగా పాటిస్తే సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చి దిద్దవచ్చు అన్నారు. సీనియర్ ఉద్యోగుల సూచనలు సలహాలు తీసుకొని రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె.వేలాద్రి, జి.దామోదర్, ఆదినారాయణ, నాగసాయి ప్రదీప్, కె.సుధాకర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ మధుసూదన్ , డిజిఎం రాముడు, వర్క్‌షాప్ డిజిఎం రామ్ రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్ ఉన్నారు.

# సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల మహా ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థకు చెందిన 11 డివిజన్ల విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించి మహా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజి. నెం. 94/2024) గోదావరిఖని ఇంచార్జ్ మహమ్మద్ రఫీ తెలిపారు. ముఖ్యంగా పెన్షన్‌ను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెంచడం, హెల్త్ కార్డు పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంపు చేయడం, ఉచిత వైద్యం అందించడం, 50 శాతం కరువు భత్యంతో కూడిన పెన్షన్ అమలు చేయడం, 2016 నుంచి గ్రాట్యుటీ చెల్లింపు, కనీస పెన్షన్‌ను రూ.15,000గా నిర్ణయించాలనే డిమాండ్లపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనం ఈ నెల 29న సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది. ఈ సమావేశంలో విశ్రాంతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై విస్తృతంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తు కార్యాచరణపై కూడా స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. విశ్రాంతి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పెద్దపల్లి డిసిపి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

నేడు మూడవ విడతలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాల్లో ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలలో 91 సర్పంచ్ స్థానాలకు గాను ఆరు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 85 సర్పంచ్ స్థానాలకు నేడు ఎన్నికలు కొనసాగుతున్నాయి. 852 వార్డు స్థానాలకు గాను 216 స్థానాలు ఏకగ్రీవం కాగా 636 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు పోలింగ్ ఒద్దాలను పెద్దపల్లి డిసిపి బి.రావ్ రెడ్డి పరిశీలించారు. పోలీస్ అధికారులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసిపి రావ్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జోన్ పరిధిలో మూడో విడతలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాలలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలోని 4 మండలాలలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్టు తెలిపారు.

# కాంగ్రెస్ కన్నాల గ్రామ ఇన్‌ఛార్జికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలం కన్నాల గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపరిచిన మల్కా రామస్వామి గెలుపునకు కృషి చేసిన, కన్నాల గ్రామ ఇన్‌ఛార్జి గుండేటి రాజేష్‌ను, నాగార్జునను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా, వార్డు మెంబర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవి స్రవంతి, మాజీ సర్పంచ్ చంద్రకళ, సీనియర్ నాయకులు ఎండి.ఫయాజ్, బూర్ల నారాయణ, డాక్టర్ శ్వేత తిరుపతి తదితరులున్నారు.

# గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశం



**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 17 (ప్రభాత వార్త)**

గ్రామ పంచాయతీ వ్యవస్థలో సర్పంచ్ కీలక పాత్ర పోషిస్తూ గ్రామాభివృద్ధికి మూలస్తంభంగా నిలవాలి. గ్రామ పాలన సక్రమంగా సాగేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం సర్పంచ్ యొక్క ప్రధాన బాధ్యతగా ఉండాలి.గ్రామ పంచాయతీ నిధులు, సిబ్బంది నిర్వహణను సమర్థంగా పర్యవేక్షి స్తూ గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని పాలనను ముందుకు తీసుకెళ్లాలి. గ్రామంలో రోడ్లు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధం, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సర్పంచ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ నిధులు, సిబ్బంది నిర్వహణను సమర్థంగా పర్యవేక్షి స్తూ గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని పాలనను ముందుకు తీసుకెళ్లాలి. గ్రామంలో రోడ్లు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధం, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సర్పంచ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

### గ్రామసభలు – ప్రజాస్వామ్యానికి పునాది

గ్రామసభలు నిర్వహించడం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. గ్రామాభివృద్ధి పనులపై చర్చించి ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవాలి. గ్రామసభలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా నిలవాలి అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ప్రభుత్వ పథకాల సమర్థ అమలు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సర్పంచ్ పర్యవేక్షణ చేయాలి. వృద్ధాప్య, వికలాంగుల, విధవ పింఛన్లు, ఇళ్ల పథకాలు, ఉపాధి హామీ పనులు, త్రాగునీటి పథకాలు వంటి కార్యక్రమాలు పారదర్శకంగా అమలు కావడంపై ప్రత్యేక దృష్టి సారించాలి.

### అభివృద్ధి పనుల్లో అధికారులతో సమన్వయం

గ్రామ అభివృద్ధి పనుల అమలులో మండల, జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయడంతో పాటు గ్రామ అవసరాలను ప్రభుత్వానికి తెలియజేయాలి.

శాంతిభద్రతలు నెలకొనేలా చూడటం సర్పంచ్ యొక్క సామాజిక బాధ్యతగా ఉండాలి. చిన్నచిన్న వివాదాలు తలెత్తకుండా గ్రామ పెద్దల సహకారంతో పరిష్కరించడంతో పాటు సామాజిక సౌహార్దం, ఐక్యత కొనసాగేందుకు కృషి చేయాలి.

### ప్రజలకు అందుబాటులో నాయకత్వం

గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను విని పరిష్కార మార్గాలు సూచించాలి. పేదలు, బలహీన వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములుగా మార్చే ప్రయత్నం చేయాలి. మొత్తంగా గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో సర్పంచ్ వ్యవస్థ కీలకంగా మారాలి అని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సర్పంచ్ నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.

# ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం సరైంది కాదు



**మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ 2025 పేరుతో నూతన బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం పెట్టడాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్ ఖండించారు. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయం తో తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గిరిజనులు ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయాల్లో ఉపాధి చూపాలని పేదలు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు,దళితులు ఐక్యంగా వామపక్షాలు, గిరిజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై పోరాడి 2005 లో ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టం వలన గత మూడు దశాబ్దాలుగా కోట్లాదిమంది పేదలు, గిరిజనులు, దళితులు, వ్యవసాయ కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎంతగానో దోహదం చేసిందన్నారు. ఈ చట్టాన్ని పట్టణాల్లో సైతం అమలు చేయాలనే డిమాండ్లు వస్తున్న క్రమంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు పూనుకోవడం సరైంది కాదన్నారు. జాబ్ కార్డుల రేషన లైజేషన్ పేరుతో ప్రస్తుతం ఉపాధి పొందుతున్న కోట్లాదిమంది కార్డులను నిర్ధాక్షణంగా తొలగించేందుకు కొత్త నిబంధన చేర్చిందని విమర్శించారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు జరుగుతున్న 60 రోజుల కాలవ్యవధి వరకు ఉపాధి పనులు నిలిపివేయాలనడం భూస్వాములు,ధనిక రైతులపై ఆధారపడమని చెప్పడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్థానంలో తెస్తున్న నూతన ఉపాధి పథకాన్ని వ్యతిరేకించాలని, ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పై ప్రజాస్వామ్యవాదులు, గిరిజన, ప్రజా సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మోహన్, లక్ష్మణ్, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ జన్మిస్తే రూ.5,016 అందిస్తా

**మోతె, డిసెంబర్ 17 ప్రభాత వార్త..**

తనను వార్డు మెంబర్‌గా గెలిపిస్తే ఆ వార్డులో ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల జన్మిస్తే రూ.5,016 అందిస్తానని హామీ ఇచ్చిన అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అయినప్పటికీ తన నా మాట నిలబెట్టుకుంటానని అంటున్నారుమోతె మండలం లోని రాంపురం గ్రామానికి చెందిన భూక్యా విజయ మాల్సూర్ .వారు రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 4వ వార్డు మెంబర్ గా పోటీ చేశారు. ఎన్నికల ప్రచారం సమయంలో తన వార్డులో ఆడబిడ్డ పుడితే పుట్టిన 21 రోజుల్లో రూ.5,000 అందిస్తానని వారు హామీ ఇచ్చారు.ఈ క్రమంలో గ్రామంలో సర్పంచ్‌తో పాటు మొత్తం 10 వార్డులు ఏకగ్రీవం కావడంతో భూక్య విజయ మల్సూర్ 4వ వార్డు మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని తెలిపారు. తన వార్డులో ఆడపిల్ల పుడితే తన కూతురు జ్ఞాపకార్థం ఆ కుటుంబానికి 'శ్రీ నవ్య పథకం' పేరుతో రూ.5,016 ఆర్థిక సాయం అందజేస్తానని వెల్లడించారు. ఈ నెల 22 న జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమంలో, ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఈ పథకం'ను అధికారికంగా ప్రారంభిస్తానని తెలిపారు.



# కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

**మెరుగైన ఫలితాల సాధన పై ఫోకస్**

**నడిగూడెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

:పదవ తరగతిలో ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. నవంబర్ 1 నుండి ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం రెండు పూటలు ఈ తరగతులను నిర్వహిస్తూ సిలబస్ రివిజన్ చేస్తున్నారు. రోజు ఒక సబ్జెక్టు చదివిస్తూ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ఉదయం పాఠశాల సమయానికి ముందు గంటసేపు పాఠశాల సమయం ముగిసిన తర్వాత మరో గంట సేపు ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. గత విద్యా సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో దాతలు ముందుకు వచ్చి సాయంత్రం పూట విద్యార్థులకు అల్పాహారాన్ని కూడా అందజేస్తున్నారు. ఉదయం వచ్చిన విద్యార్థులు సాయంత్రం వరకు ఉండాలంటే ఆకలి అవుతున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చారు. మండల విద్యాశాఖ అధికారులు కూడా ప్రత్యేక తరగతులను పర్యవేక్షి స్తున్నారు. ప్రధానోపాధ్యాయులు కూడా ప్రత్యేక తరగతుల సమయం ముగిసిన తర్వాతే ఇంటి ముఖం పడుతున్నారు. అదేవిధంగా జూనియర్ కాలేజీల్లో కూడా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. కాలేజీల్లో కూడా మంచి ఫలితాలను సాధించేందుకు గాను ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పును విరమించుకోవాలి

**పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**

**భువనగిరి రూరల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

:మహాత్మ గాంధీజీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును ప్రధానమంత్రి మోడీ వికసిత్ భారత్ రోజువారి యోజన గా పేరు మార్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలో ఎస్వీ హోటల్లో బుధవారం ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీల తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య లు మాట్లాడుతూసిపిఎం యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధి కొరకు ప్రతిరోజు గ్రామాలలోనే పనిచేసుకునేటట్లు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి అమలు చేసిందని అన్నారు.నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పథకం పేరు మార్పు చేయడానికి పార్లమెంటులో తీర్మానాన్ని ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం విరమించుకోవాలని సమావేశంలో తీర్మానించారు. తొలగించినట్లయితే అంచలవారిగా ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు సామాజిక ఆర్యవైశ్య వ్యాపార సీనియర్ సిటిజన్ అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ అధ్యక్షుడు బర్రె జహంగీర్, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, దిడ్డికాడి నర్సింగ్ రావు,కూరెళ్ళ జనార్ధన్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ సోమచంద్రగుప్త,వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేష్,చొల్లేటి గోవర్ధన చారి,పిట్టల బాలరాజ్ పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్,వనం రాజు, బెల్దే ఆనంద్, రంగా కృష్ణ,ఎండి అతార్, హనుమంతరావు,బచ్చు నాగేందర్ గుప్తా, కొత్త నరసింహస్వామి,కృష్ణారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

